APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 30 మే 2026 | సంపుటి : 17 | సంచిక : 259 | పేజీలు : 12 | వెల : 5/-




తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది

- యూపిపిఎస్‌సిని చూసి నేర్చుకోండి
- విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆందోళనకు బాధ్యులెవరు
- నీట్ పేపర్ లీక్‌పై మరోమారు సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ వివాదంపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పర్యవేక్షణా యంత్రాంగాలు, సంబంధిత కమిటీలు ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఉల్లంఘన ఎలా జరిగిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభను కలిగిస్తుందని, వారిని ఇలా నిరాశపెట్టడం సరికాదని అభిప్రాయపడింది. పేపర్ లీక్ విషయంలో లోపాలకు జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అప్పటి వరకు అసలు సమస్య ఆగదని వ్యాఖ్యానించింది. అయితే, యువత ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. పరిస్థితిని ప్రధానమంత్రి కూడా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారనిచెప్పారు. జూన్ 21న మరోసారి నిర్వహించే నీట్-యూజీ పరీక్ష కోసం కొత్త యంత్రాంగాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిస్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేసింది. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు నేషనల్ టెస్టింగ్

మిగతా 2వ పేజీలో..

### నీట్ పేపర్ లీకేజీ దోషులను వదలం

- వారిని కఠినంగా శిక్షించి తీరుతాం
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



2 లో..

## సెక్స్ వర్కర్లపై దాడులు సరికాదు

- వారు కూడా మనుషులే అని గుర్తించాలి
- లైంగిక వృత్తిలో ఉన్నవారికి ఆధార్ కార్డులు ఇవ్వాలి
- భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

స్వచ్ఛందంగా ప్రాస్టిట్యూషన్‌ను ఎంచుకోవడం, మానవ అక్రమ రవాణా బారినపడి సెక్స్ వర్క్‌లోకి దిగడం మధ్య స్పష్టమైన తేడా ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇష్టపూర్వకంగా సెక్స్ వర్క్ చేసే వయోజనులను వేధించవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. సెక్స్ వర్కర్లకు చట్టపరంగా సమాన రక్షణ ఉండాలని పేర్కొంది. దాడుల సమయంలో వారి గుర్తింపును వెల్లడించొద్దని మీడియాకు కూడా వార్నింగ్ ఇచ్చింది. దేశంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమగ్ర మార్గదర్శకాలు జారీ చేసింది. స్వచ్ఛందంగా సెక్స్ వర్క్‌ను ఎంచుకున్న వారికి, మానవ అక్రమ రవాణా ముఠాల బారిన పడి ఈ రొంపిలో కూరుకుపోయిన బాధితులకు మధ్య తేడాను గుర్తించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సొంత ఇష్టంతో సెక్స్ వర్క్ నిర్వహించే వయోజనులపై దాడులు చేయడం, క్రిమినల్ కేసులు పెట్టడం చట్టవిరుద్ధమని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం లైంగిక వృత్తిలో తల్లి ఉందనే ఏకైక కారణంతో ఆమె నుంచి బిడ్డను బలవంతంగా వేరు చేయలేరనికూడా సుప్రీం కోర్టు పేర్కొంది. రెస్క్యూ ఆపరేషన్ల సమయంలో సెక్స్ వర్కర్ల ఫోటోలు, వీడియోలు ప్రసారం చేయడం నేరమని పేర్కొంది. నివాస ధ్రువీకరణ పత్రాలు లేకపోయినప్పటికీ సెక్స్ వర్కర్లందరికీ

మిగతా 2వ పేజీలో..





## ఫేక్ జీవోలతో భూ ఒప్పందాలు

- నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమికి ఎసరు
- నకిలీ ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు

**మేడ్చల్, నీలగిరివార్త :**

ఫేక్ జీఓలు, అక్రమ భూ ఒప్పందాల ద్వారా భారీ మోసానికి పాల్పడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయికిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు సహా మరికొందరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గండిపేట సర్వే నెంబర్ 18లోని ప్రభుత్వ భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూమిని తమదిగా చూపిస్తూ ఫేక్ జీఓలు తయారు చేసినట్లు దర్యాప్తులో తేలింది. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ఈ నకిలీ జీఓలను వైరల్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రభుత్వం భూమిని క్రమబద్ధీకరించినట్లు చెబుతూ

మిగతా 2వ పేజీలో..

## ఉచిత కరెంట్ ఎగవేసే పన్నాగం

### కాంగ్రెస్ తీరుపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదు. 3 గంటల కరెంట్ చాలని ఈఆర్‌సీ ఎదుట కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే , అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యలు రేవంత్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేశాయని పేర్కొన్నారు. అమెరికా వేదికగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ఇప్పుడు అమలు చేసే దిశగా కుట్రలు జరుగుతున్నాయని వెల్లడించారు. పొలం అంటే ఏమిటో.. బోరు ఆగిపోతే పంట ఎలా ఎండిపోతుందో.. రైతు రాత్రింబవళ్లు ఎలా కష్టపడుతాడో తెలియని వాళ్లు మాత్రమే 3 గంటల కరెంట్ చాలని మాట్లాడతారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలబెట్టిందని, కాంగ్రెస్ మాత్రం అదే రైతును మళ్లీ చీకట్లలోకి నెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత

మిగతా 2వ పేజీలో..





## రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం

- జూన్ 2న అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలి
- 31న కార్మికులందరూ డిమాండ్ డే పాటించాలి
- కార్మికులకు ఆర్టీసీ జేఏసీ పిలుపు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కోసం జూన్ 2న అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న కార్మికులందరూ డిమాండ్ డేను పాటించాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కో-కన్వీనర్ బి.యాదగిరి మాట్లాడారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం

మిగతా 2వ పేజీలో..

### పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం

- కల్తీ మద్యానికి 11మంది మృత్యువాత
- ఆందోళనకరంగా పలువురి పరిస్థితి



2 లో..

## తెలంగాణ బిడ్డలను ముట్టుకుంటే ఖబర్దార్

- పాపెసర్ నాగేశ్వర రావును అరెస్ట్ చేస్తే తీవ్ర పరిణామాలు
- మళ్లీ గో బ్యాక్ ఆంధ్ర ఉద్యమం చేపడతాం
- జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ బిడ్డలను ముట్టుకోవాలని ఆంధ్ర నుండి ఎవరైనా ప్రయత్నిస్తే, ఇక్కడ తీవ్ర పరిణామాలు ఉంటాయని, 'గో బ్యాక్ ఆంధ్ర' ఉద్యమం మళ్లీ మొదలవుతుందని జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌రావును విమర్శించే స్థాయి, అర్హత పవన్ కళ్యాణ్‌కు లేవని అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. దమ్ముంటే తెలంగాణకు వచ్చి నాగేశ్వర్ రావును అరెస్ట్ చేయండి, అప్పుడు ఆయన ఇంటి ముందు అడ్డుగా నేనునిలబడతాను అంటూ పవన్ కళ్యాణ్‌కు సవాల్ విసిరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు . పవన్ కళ్యాణ్‌ను ఒక ప్యాకేజ్ స్టార్ గా అభివర్ణించిన ఆయన, భవిష్యత్తులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గనుక ఎక్కువ ప్యాకేజ్ ఇస్తే ఆయనకు కూడా సపోర్ట్ చేయడానికి పవన్ వెనకాడరని ఎద్దేవా చేశారు.



## ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్లు

- 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలారైజేషన్
- నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు
- 18 గిగావాట్లను ప్రధాన గ్రిడ్‌కు కనెక్ట్
- రూ.22 వేలకోట్లతో ప్రతిపాదనలు
- విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, నీలగిరివార్త :**

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి.. ఆ మేరకు విద్యుత్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖపై సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ-డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల

మిగతా 2వ పేజీలో..

## ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు లేవు

- 80శాతం ధాన్యం కుప్పల పేరుకున్నాయి
- బిజెపి భరోసా యాత్రలో అసలు నిజాలు గమనించాం
- సిఎం రేవంత్‌కు అధికారులపై పట్టు లేదన్న ఏలేటి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రంలో రైతాంగం పడుతున్న బాధలు తెలుసుకునేందుకు'రైతు గోస - బీజేపీ భరోసా' పేరుతో యాత్ర చేపట్టామని అసెంబ్లీలోబీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. 4 రోజుల పాటు అనేక జిల్లాల్లో పర్యటించి.. రైతాంగం ఆర్తనాదాలు విన్నామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు 80 శాతం పూర్తి అయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని.. కానీ తాము చేసిన ఈ యాత్రలో 80 శాతం ధాన్యం కుప్పలు పేరుకుపోయి కనిపించాయని

మిగతా 2వ పేజీలో..



## చర్లపల్లి జైలుకు బండి భగీరథ్

**హైదరాబాద్, నీలగిరివార్త :**
పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీసు కస్టడీ విచారణ ముగిసింది. 3 రోజుల పోలీస్ కస్టడీ గడువు ముగియడంతో విచారణ తర్వాత మల్కాజిగిరి కోర్టులో హాజరు పర్చారు. అనంతరం కోర్టు ఆదేశాలతో చర్లపల్లి జైలుకు తరలించారు. ప్రధానంగా బాధితురాలితో ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, స్నాప్‌చాట్ చాటింగ్‌కు సంబంధించి ఆధారాలను పోలీసులు ఇప్పటికే సేకరించారు. వాటి ఆధారంగానే భగీరథ్‌ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

## తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, నీలగిరివార్త:** తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. మాసాబ్ ట్యాంక్ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో శుక్రవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలక్రిష్ణ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 16,726మంది అభ్యర్థులు (93.60 శాతం) క్వాలిఫై అయ్యారు. ఈ సందర్భంగా బాలక్రిష్ణరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల చేస్తామని చెప్పారు. జూలై మొదటి వారంలో క్లాసెస్ ప్రారంభం అవుతాయని తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే కేటగిరీల వారీగా కౌన్సెలింగ్ తేదీలు, సర్టిఫికేట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నమోదుకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రకటించనుంది. అడ్మిషన్ల పక్రియ ముగిసే వరకు విద్యార్థులు తమ ర్యాంక్ కార్డులను, హాల్‌టికెట్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించారు.

## మాజీమంత్రి గాదె వెంకట్‌రెడ్డి కన్నుమూత



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి కన్నుమూశారు. గతకొద్ది రోజులుగా వయోభారం, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. వెంకటరెడ్డి మృతిని ఆయన కుటుంబ సభ్యులు ధృవీకరించారు. వెంకట రెడ్డి మరణంపై పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1940 జూలై 10న ఆంధప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండలం పావులూరులో గాదె వెంకటరెడ్డి జన్మించాడు. ఎల్ ఎల్‌బీ పూర్తిచేసిన ఆయన కాంగ్రెస్‌పార్టీ రాజకీయ అరంగ్రేటం చేశారు. 1967లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరుచూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆ తరువాత 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా..1978లో జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రెండు సార్లు మద్దుకూరి నారాయణ రావుపై ఓడిపోయారు. 1983, 1985,1989 ఎన్నికల్లో వరుసగా ఓటమి చవిచూశారు. తిరిగి 1991 ఉప ఎన్నికల్లో అలాగే 1994 సార్వత్రిక ఎన్నికల్లో పరుచూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రి వర్గంలో మంత్రిగా పనిచేశాడు. 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బాపట్ల నుంచి ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి,కొణిజేటి రోశయ్య మంత్రివర్గంలో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశాడు. ఆంధప్రదేశ్ విభజన తరువాత జరిగిన 2014 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు.

## పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం

**కల్తీ మద్యానికి 11మంది మృత్యువాత**

**పుణె, నీలగిరివార్త డెస్క్:** మరోమారు కల్తీ మద్యం కాటేసింది. మహారాష్ట్ర లోని పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం చోటుచేసుకుంది. పుణె, పింప్రి-చింఛ్వాడ్ జంట నగరాల్లో ఇప్పటివరకు 11 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. లోకల్ మద్యం సేవించిన అనంతరం బాధితులు ఒక్కసారిగా వాంతులు, కంటిచూపు మందగించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలతో కుప్పకూలినట్లు సమాచారం. వెంటనే వారిని సమీప ఆస్పత్రులకు తరలించినప్పటికీ పలువురు చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై స్పందించిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం

మొదటిపేజీ తరువాయి..
చేయటానికి చర్యలు చేపట్టి శాసనసభలో బిల్లు కూడా పాస్ చేసిందని గుర్తు చేశారు. కేవలం విలీన తేదీని ప్రకటించాల్సిన సమయంలో ప్రభుత్వాలు మారాయని తెలిపారు. ఇటీవల ఆర్టీసీ సమ్మె సందర్భంగా మంత్రులతో కూడిన ఉపసంఘం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి అధికారికంగా ప్రకటన చేశారని తెలిపారు. ఇటీవల విలీనం కంటే ముందు ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో కార్మికుల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నదని అన్నారు. ఆర్టీసీ విలీనానికి అపాయింటెడ్ తేదీని తెలంగాణ ఆవిర్భావ దినమైన జూన్ 2న ముఖ్యమంత్రి ప్రకటించాలని కోరుతూ మే 31 న సింగిల్ డిమాండ్ పై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపో, యూనిట్లలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి డిమాండ్ డే పాటించాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్లు

మొదటిపేజీ తరువాయి..




విద్యుత్ ను అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్ కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశిరచుకున్నామని.. దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే.. రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఈ నెట్ వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌళిక సదుపాయాలు పెరిగితే.. ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు.

# బాల్క మాటలు దేశద్రోహం కదా?

- మిలిటెంట్ కార్యకలాపాలు చేపట్టాలి, సింగరేణి భవన్, జిఎం కార్యాలయాలు కాలబెట్టండి, రైల్వే పట్టాలు కొసివేయడం, భద్రతకు ముప్పు కలిగించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్..
- సింగరేణి గడ్డ ఒకప్పుడు సికాస పోరాటాల గడ్డ, పోలీసులతో భయపెట్టిన వారికి చుక్కలు చూపెట్టిన సికాస గడ్డ మాజీ మంత్రి హరీష్ రావు..
- ఎన్నికల్లో ఇచ్చిన మాట మారు మాట్లాడని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్..
- దేశంలో నమోదవుతున్న ఉపా కేసులు కనువిప్పు కల గాలి, పార్లమెంట్ భద్రత ఉల్లంఘనలో 14000 ఛార్జ్ షిట్..







**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

హైదరాబాద్ తెలంగాణ భవన్ వేదికగా మంగళవారం జరిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడిన మాటలు బొగ్గు సంఘం నాయకుల సాక్షిగా బిఆర్ఎస్ పార్టీకి నిప్పు పెట్టింది. సింగరేణి కార్యాలయాలు కాలబెట్టండి, రైలు పట్టాలు కోసేయండి, మిలిటెంట్ కార్యకలాపాలకు ప్రణాళికలు వేయండి, ముందు కాలబెట్టు డబ్బులు అవే వస్తాయని, జాతీయ రహదారి దిగ్బంధం, ధర్నాలకు రైతులు రావడం లేదు అంటూ మన వాళ్ళే వందమంది వస్తున్నారని, ఉద్యమం ఉధృతం కావాలంటే మిలిటెంట్ తరహా కార్యకలాపాలు చేపట్టాలని బాల్క తెలంగాణ భవన్ సాక్షిగా అన్నారు. బాల్క వ్యాఖ్యల పై మందమర్రి పోలీసులకు కాంగ్రెస్ నాయకులు నిరటి వెంకటేష్ అధ్వర్యంలో ఫిర్యాదు, మల్కాజిగిరి పోలీసులకు మహిళా నాయకురాలు రామిల్ల రాధిక ఫిర్యాదు, ఎమ్మెల్సీలు రాష్ట్ర డీజీపీ వరకు వెళ్లి సుమన్ పై ఫిర్యాదులు చేశారు. బాల్క సుమన్ బుధవారం నిర్వహించిన మరో సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రామగుండం, జడ్చర్ల ఎమ్మెల్యేలు ఫ్యాక్టరీ తగలబెడుతా అనడం, నరుకుత అనడం, ప్రగతి భవన్ బాంబులు పెట్టి పేలుస్త అనడం పట్ల ఎందుకు కేసులు నమోదు కాలేదని ప్రశ్నించారు. సింగరేణిలో నలుబై లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం కావడం జరిగిందని సింగరేణి సంస్థ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సొమ్ముగా మారిందని మండిపడ్డారు. తను తెలంగాణ ఉద్యమ సమయం నుండి మొన్న క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల వరకు వందలసార్లు అరెస్ట్ కావడం జైలు జీవితం గడపటం జరిగిందని అన్నారు. క్యాతనపల్లీ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తలపెట్టిన సభలో పాల్గొన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ సింగరేణి గడ్డ ఒక్కపుడు సికాస పోరాటాల గడ్డ, పోలీసులతో భయటపెట్టిన వారికి చుక్కులు చూపెట్టిన సికాస గడ్డ ఇది, కాంగ్రెస్ తాటాకు చప్పుల్లకు భయటపడే గడ్డ కాదు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోల్ బెల్ట్ అసాంఘిక శక్తులకు అంతర్గర్ణ శుద్ధితో తమ అంతరాత్మ సాక్షిగా అండగా నిలబడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు ముఖ్యంగా యువత నుండి తీవ్ర వ్యతిరేకతను ముటగట్టుకుంది. కోల్ బెల్ట్ లో గులాబీ ఎమ్మెల్యేల అరాచకాలు శృతిమించిన నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఎత్తుకున్న నల్ల నేల బిడ్డలు నెలకు ఎత్తేసికొట్టారు అనేది స్పష్టం. బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం కావచ్చు అధికారంలోకి కాంగ్రెస్ రావడం కావచ్చు ప్రజలే న్యాయ నిర్ణేతలుగా బాధిత ప్రజలు ఓటుతో పాలకులుకు బుద్ధి చెప్పారు తప్ప ముగిసిన సికాస, పీపుల్స్ వార్, పాణిబక్షి దళాలు లేదా ముఠాలు కాదు అనేది ఈ నాయకులకు తెలిసేలా, అర్ధం అయ్యేలా ఎవ్వరు చెప్పాలి?. నాటి పరిస్థితుల్లో సికాస 1983 నుండి 2005 వరకు కార్మికుల కోసం వారి హక్కుల కోసం ఎన్ని త్యాగాలు చేసిందో అంతకు మించిన ధనార్జన, అధర్మ, అవినీతి, అనైతికత కార్యకలాపాలతో కొందరు మావోయిస్ట్ సానుభూతి పరులు కోట్ల రూపాయలు వెనకవేసుకున్న ముఠా సభ్యులు అప్పుడు బిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాటలకు ట్యూన్ కలపడం కోల్ బెల్ట్ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. రాజకీయ జీవితం అంధకారం కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులకు కోల్ బెల్ట్ ప్రజలు అధికారం అందిస్తే బాధ్యతగల పోలీసులు, ఇంటలిజెన్స్ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని ప్రజలను పీడించే మాజీ మావోయిస్టులు, అరాచకవాదులకు అభయం ఇస్తు కాంగ్రెస్ వృక్షపు కొమ్మల మీద స్థానం కల్పించి బిఆర్ఎస్ పార్టీని మించిపోతున్న కాంగ్రెస్ పార్టీ తీరు కోల్ బెల్ట్ లో కాంగ్రెస్ పతనానికి భవిష్యత్తులో నాంది అవుతుందేమో. కోల్ బెల్ట్ కరువు ప్రాంతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ బాధితులైనా నిరుద్యోగులు, యువకులకు ఎన్నికల సమయంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి 45000ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలో గెలుపొంది ఎమ్మెల్యే వివేక్ మంత్రి సైతం అయ్యారు, తన కుమారుడు ఎంపి అయ్యారు. నియోజకవర్గం యువత మాత్రం నిరుద్యోగం, నిరాశ, నిస్పృహతో నివురుగప్పిన నిప్పులా ఉన్నారు. రెండు దశాబ్దాలుగా గూఢచార పనులు నడుపుతు కుటుంబాలకు కుటుంబాలను తమ మనుగడ కోల్పోయే పరిస్థితికి కారకులైన ఓ బృందం అవినీతి అనైతికత కార్యకలాపాలతో కోల్ బెల్ట్ లో పలువురు ఎమ్మెల్యేలను గుప్పెట్లో పెట్టుకొని ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చేయడం సాంప్రదాయంగా వస్తుంది. అలాంటి ముఠా సభ్యులు కొందరు ఓ కార్యక్రమం ఏర్పాటు చేయడం అందులో మంత్రి తన ప్రచారం కోసం పాల్గొనడం తీవ్ర చర్చకు తెరలేపింది. 45000ల ఉద్యోగాలు అంటూ మంత్రి ఎన్నికల ప్రచారంలో గీత గీయడం ఆ అంశంపై నేటికి మారు మాట్లాడకుండా కొత్తగా నియోజకవర్గం నుంచి వందమందితో మొదలై దశల వారీగా విదేశాలకు యువతను ఎగుమతి చేస్తానని ఇది గొప్ప ప్రభుత్వ యజ్ఞం అంటూ మంత్రి మరో పెద్ద గీత గీయడం కోల్‌బెల్ట్ ప్రజలకు తెలియదంటారా? దీనికి తోడు నియోజకవర్గంలో సింగరేణి గనులు మూతపడటం, అవసరమైన స్థాయిలో కొత్త గనులు రాకపోవడంతో పేదరికం విలయతాండవం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల ఖర్చుల కోసం బాల్క భూములను రాయించుకున్న గులాబీ రియల్ ఎస్టేట్ రాబందులు పదవులు భోగాలు అనుభవిస్తే అభిమానం చూపిన పాపానికి యువతను నేరాలకు ప్రేరేపించడం ఏమిటి?. బీఆర్ఎస్ నాయకులు కావచ్చు, కాంగ్రెస్ పాలకులు కావచ్చు మీ మీ స్వప్రయోజనాల కోసం ఆగ్రహావేశాలతో ఉన్న యువకులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ప్రసంగంతో యువత జీవితాలను నాశనం చేయడం, జైలుపాలు చేయడమే మీ ఉద్దేశమా అంటూ కోల్‌బెల్ట్ ప్రజలు ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఈ ప్రశ్నల నుండి మీరు తప్పించుకుని తిరుగుతారని బొగ్గు బిడ్డలు అడుగుతున్నారు. నాయకుల రెచ్చగొట్టే ప్రసంగాలు, తప్పుడు ఆలోచనలతో తీవ్రవాద చర్యలకు పాల్పడిన యువకుల పై నమోదైన ఉపా కేసు దేశ యువత కళ్లు తెరిపిస్తోంది. 2023లో పార్లమెంట్ లోకి చొరబడి దేశవ్యతిరేక చర్యలకు పాల్పడిన ఆరుగురు యువతి, యువకుల ఘటన పై దేశ చరిత్రలోనే 140 మందికి పైగా ఎంపీలు సస్పెండ్ కావడం తెలిసిందే. నాటి పార్లమెంట్ భద్రత ఉల్లంఘన ఘటన అందరికీ గుర్తుంది. ఈ ఘటనలో యువకుల పై ఉపా కేసు నమోదు కావడం, రెండు సంవత్సరాలు గడుస్తున్నా జైలు, కోర్టుల మధ్యే వారి జీవితం కొనసాగడం కనిపిస్తుంది. ఈ కేసు విచారణలో ఢిల్లీ ప్రత్యేక సెల్ బృందం గత వారం 14,000 పేజీల ఛార్జ్ షీట్ కోర్టుకు సమర్పించడం జరిగింది. దేశం ఉలిక్కిపడెల చోటుచేసుకున్న ఘటనలు, దుర్ఘటనలు భీమా కోరేగావ్ 16 మంది నిందితులు ఆరోపణలు ఎదుర్కోవడంలో 10000 ఛార్జ్ షిట్ నమోదు కాగా ఇతర బాంబు పేలుళ్ల పై నమోదైన ఉపా కేసులతో పోల్చితే పార్లమెంట్ భద్రత ఉల్లంఘన దుర్ఘటనలో 14000 ఛార్జ్ షిట్ నమోదు కావడం అగ్రగామిగా నిలిచింది. బాల్క కావచ్చు, మరో గెలుపొందిన నాయకుడు కావచ్చు తమ స్వార్థం కోసం రెచ్చగొట్టే వాక్యాలు ప్రసంగంతో వారి అనుచరులైన యువతను ఉపయోగించి, జాతి సంపద అయిన రైల్వేను కోయాలని, సింగరేణి సంస్థ లేదా గని కార్మికుల ఆస్తులను ధ్వంసం చేయాలనే వంటి చర్యలకు ప్రేరేపించడం వల్ల తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సింది ఎవ్వరు ?. చివరకు బలి అవుతున్నది ఎవ్వరు?. యువత కాదంటారా? ఎన్కౌంటర్ లో మరణించిన మావోయిస్టు అంత్యక్రియలకు హాజరైన గదే ఇన్నారెడ్డి లొంగిపోయిన మావోయిస్టులను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ హోమ్ మంత్రి అమిత్ అనిల్ చంద్ర షా ల పై చేసిన వ్యాఖ్యలకు కేసు నమోదు చేసి జైలుకు పంపే గౌరవ చట్టం అధికారంలో లేదా ప్రతిపక్షంలో ఉన్న వారి పట్ల నోరు, కండ్లు, చెవులు ఎందుకు మూసుకుంటుంది, పాలితులకు వర్తించే చట్టం ప్రతినిధులకు, పాలకులకు ఎందుకు వర్తించడం లేదు మై లాడ్..

## నీట్ పేపర్ లీకేజీ దోషులను వదలం

**విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** నీట్ యూజీ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్ యూజీ ఎగ్జామ్‌లో అవకతవకలు జరిగాయని.. ప్రశ్న పత్రం నిజంగానే లీక్ అయిందని అంగీకరించారు. పేపర్ లీక్‌లో ప్రమేయం ఉన్న వారెవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించిన అన్ని కేసులను ఫాస్ట్-ట్రాక్ కోర్టులలో విచారిస్తామని..తద్వారా నిందితులకు త్వరితగతిన కఠిన శిక్ష పడేలా చూస్తామని పేర్కొన్నారు.నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఫెయిల్ అయ్యిందన్నారు. శుక్రవారం కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఓనేషనల్ మీడియా టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..నీట్ యూజీ పేపర్ లీక్ అయిందని అంగీకరిస్తున్నాను. ఎన్‌టీఏ విఫలమైంది. ఈ విషయాన్ని నేను ఒప్పుకుంటున్నానని పేర్కొన్నారు. వైద్య ప్రవేశ పరీక్ష సమగ్రతను దెబ్బతీస్తున్న విద్యా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడానికి మోడీ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. పేపర్ లీకేజీలో పాలుపంచుకున్న వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో నెలకొన్న గందరగోళంపైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించారు. సీబీఎస్ఈ మూల్యాంకన వ్యవస్థలో ఓఎస్ఎంకు సంబంధించిన సాంకేతిక సమస్యలతో సహా పలు సమస్యలు ఉన్నాయని అన్నారు.

## నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది

మొదటిపేజీ తరువాయి..
ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. యూపీఎస్‌సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్‌సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు కేంద్రం ఏర్పాటు చేసిన హైలెవెల్ కమిటీ చైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డా. రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డా. రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను కోర్టు ప్రశ్నించారు. గతంలో అనేక రక్షణలను ఏర్పాటు చేసినా పేపర్ లీక్ ఎలా అయ్యిందని అన్నారు. ఇందుకు డా. రాధాకృష్ణన్ బదులిస్తూ పేపర్ సెట్టింగ్ పక్రియలో సమస్య ఉందని అన్నారు. ప్రస్తుతం ఆ లోపాలను సరిదిద్ది వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా గతంలో మొత్తం 101 సూచనలు చేశామని చెప్పారు. వాటిల్లో 60 తాత్కాలిక సూచనలను 2025-26 పరీక్ష కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు చెప్పారు. ఇతర మార్గదర్శకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని ధీమా వ్యక్తం చేశారు. సంస్కరణలే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం సంస్కరణలతో పరిస్థితి చక్కబడదని కోర్టు వ్యాఖ్యానించింది. తప్పు జరిగినప్పుడు బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొంది. బాధ్యత ఎవరు తీసుకుంటారనేది తేల్చకుండా ఎన్ని కమిటీలు, మీటింగ్‌లు ఏర్పాటు చేసిన ఫలితం ఉండదని వ్యాఖ్యానించింది. ఇక ఈ అంశంపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పేపర్ లీక్‌పై విచారణ జరుగుతోందని అన్నారు. జూన్ 21 నాటి పరీక్ష నిర్వహణ కోసం కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ప్రధాని స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షిస్తున్నారని కోర్టుకు తెలిపారు.

## సెక్స్ వర్కర్లపై దాడులు సరికాదు

మొదటిపేజీ తరువాయి..



తక్షణమే ఆధార్ కార్డులు జారీ చేయాలని కూడా ఆదేశించింది. స్వచ్ఛందంగా ఈ మార్గాన్ని ఎంచుకున్న వారినివదిలి, మహిళలు, మైనర్లను అక్రమ రవాణాచేసే మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా సుప్రీం కోర్టు ఆదేశించింది.

## ఉచిత కరెంట్ ఎగవేసే పన్నాగం

మొదటిపేజీ తరువాయి..
రుణమాఫీని అటకెక్కించారని, రైతుబంధు బంద్ చేశారని, పంట బోనస్‌బోగస్ చేశారని మండి పడ్డారు. ఎరువుల సరఫరాలో ఫెయిల్ అయ్యారు. పంట కొనుగోళ్లు చేయక రైతుల ప్రాణం తీస్తున్నారని విమర్శించారు. ఇవి చాలదన్నట్లు కేసీఆర్ ఎంతో శ్రమించి అమలు చేసిన 24 గంటల కరెంట్‌ను ప్రణాళిక ప్రకారం ఖతం పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతు డిస్కం వెనుక దాగి ఉన్న కాంగ్రెస్ అసలు కుట్ర ఇదేనా?అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. కరెంట్ కోతలతో, రైతులకు వాతలు పెట్టాలని చూస్తున్న రేవంత్ కుట్రలను తెలంగాణ రైతాంగం గమనిస్తోందని, రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని జోస్యం చెప్పారు.

## ఫేక్ జీవోలతో భూ ఒప్పందాలు

మొదటిపేజీ తరువాయి..
ఐదు ఫేక్ జీఓలను సృష్టించిన నిందితులు, ఆ భూమిని ఎకరాకు రూ. 3.5 కోట్లకు అమ్మేందుకు కుట్ర చేసినట్లు సమాచారం. ఈ భూమి డీల్‌లో బొల్లా రమేష్, బ్రహ్మానాయుడుతో ఒప్పందం కుదిరినట్లు దర్యాప్తులో బయటపడింది. బొల్లా బ్రహ్మానాయుడుకు నిమ్మల కుటుంబం నుండి రెండు విడతలుగా డబ్బు ట్రాన్స్‌ఫర్ అయినట్లు పోలీసులు తెలిపారు. మొత్తం భూ లావాదేవీల్లో సుమారు నాలుగు కోట్లు చేతులు మారినట్లు దర్యాప్తులో తేలింది. కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి, బ్యాంక్ పాస్‌బుక్స్, మొబైళ్లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు.

## ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు లేవు

మొదటిపేజీ తరువాయి..
ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పోరాటం చేయగానే.. ప్రభుత్వం సమీక్షలు, జిల్లాల్లో కల్లాల బాట పడుతుందని ఆరోపించారు. ఇవే సమీక్షలు, పర్యటనలు మంత్రులు ముందే చేస్తే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్మినిస్ట్రేషన్‌పై కంట్రోల్ లేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో దోపిడి రాజ్యం నడుస్తోందని విమర్శించారు. రైతుల వద్ద ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేయలేకపోతే.. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయలేదా? అని రేవంత్ సర్కార్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇసుక, సిమెంట్ లారీలను ముందే ఆపి ధాన్యం సేకరణ ఎందుకు చేయలేదని ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. రైతులే గన్నీ బ్యాగులు కొనే పరిస్థితి లేదన్నారు. లారీ, హమాలీల ఖర్చు రైతులే చెల్లిస్తున్నారని తద్వారా రైతాంగం శ్రమను ఈ విధంగా దోపిడీ చేస్తున్నారని చెప్పారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# దోపిడీ లేని కార్మిక రాజ్యం కై పోరాడాలి



లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ.

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి,మే 29:**

దోపిడి పీడ అణిచివేతలేని సమ సమాజమే లక్ష్యంగా తన జీవితాంతం పోరాడిన కక్కునూరి నగేష్ స్ఫూర్తితో కార్మిక వర్గం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాకలక్ష్మీనారాయణపిలుపునిచ్చారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో సిఐటి నాయకుడు కక్కునూరి నగేష్ ప్రథమ వర్ధంతి సభను స్థానిక ఫంక్షన్ హాల్లో కర్నాటి సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు ఏర్పాటు చేసిన సమావేశానికి విచ్చేసిన లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఉమ్మడి చండూరు మండలం లో కార్మిక వర్గ హక్కుల కోసం కక్కునూరి నగేష్ నిరంతరం పోరాడారని అన్నారు. ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకు పోవడం కోసం కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక హక్కుల్ని కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య?ప్రజానాట్యం మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు కర్నాటి మల్లేశం రైతు సంఘం రాష్ట్ర నాయకులు చాపల మారయ్య?చేనేత రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం ఎజజూం?రాష్ట్ర కమిటీ సభ్యులు బి శివకుమార్?ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి?రైతు సంఘం జిల్లా నాయకులు దొంతగాని పెద్దలు?ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దగాని నరసింహ డివైఎఫ్ఐ నాయకులు కట్ట లింగస్వామి?పగిళ్ల శ్రీనివాస్ అచ్చిని శ్రీనివాస్?టేకుమట్ల కృష్ణ జెర్రిపోతుల ధనంజయ రాచమల్ల వెంకటరెడ్డి పర్సగోని యాదగిరి బి కనకయ్య కుండే సత్తయ్యఖమ్మం రాములు విశ్వనాథ చారి కర్నాటి యాదయ్య ఖమ్మం రాములమ్మ
?నగేష్ కుటుంబ సభ్యులు కక్కునూరు పార్వతమ్మ దీపు కక్కునూరి రాము తదితరులు పాల్గొన్నారు
?

# గోలి లక్ష్మమ్మ మృతి బాధాకరం.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

గోలి లక్ష్మమ్మ మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోనే బృందావనపురం గ్రామ మాజీ ఎంపీటీసీ గోలి సునీత అత్త గోలి లక్ష్మమ్మ మృతి చెందడంతో శుక్రవారం కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, మండల సమన్వయకర్త అనంతల ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శీను, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని ఉపేందర్, వార్డు సభ్యులు కంభంపాటి నాగేశ్వరరావు, పుట్టా సీతయ్య,మేకల వీరబాబు, ఎస్కే జలీల్, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ విద్యుత్ 1104 యూనియన్ మేడే వేడుకలు:

## గుర్రంపోడు, డిండీ, చందంపేట, పి.ఎ. పల్లి మండలాల్లో జెండా ఆవిష్కరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ విద్యుత్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) వేడుకలను శుక్రవారం జిల్లావ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. గుర్రంపోడు, డిండీ, చందంపేట, మరియు పి.ఎ. పల్లి మండల కేంద్రాలలో యూనియన్ నాయకులు విధిగా సంఘం జెండాలను ఆవిష్కరించారు.కార్మికుల హక్కుల రక్షణే ధ్యేయంగా సాగిన ఈ కార్యక్రమాలలో 1104 విద్యుత్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తూము జైపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నిమ్మచెట్ల వెంకటయ్య, మరియు రాష్ట్ర నాయకులు వనపాల్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కార్మికులు తమ హక్కుల సాధన కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, 1104 యూనియన్ ఎల్లప్పుడూ కార్మిక శ్రేయస్సు కోసమే పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో
మధుసూదనచారి (కంపెనీ నాయకులు),
సంజీవరెడ్డి (డివిజన్ అధ్యక్షులు),
నాగలక్ష్మి, జే ఏ ఓ (జిల్లా సీనియర్ నాయకురాలు),రఘుమోహన్ రెడ్డి, కైలాష్ (సబ్ డివిజన్ లీడర్లు),శంకరనాయక్, పి. అంజయ్య (ఆఫ్ ఎం ,బిక్షం, ప్రతాప్ ( ఎల్ ఐ),అక్తర్ హుస్సేన్, ధన్ సింగ్ (సీనియర్ నాయకులు). ఈ మేడే వేడుకలలో ఆయా మండలాలకు చెందిన విద్యుత్ కార్మికులు, సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంది మరియు సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో



పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# 11వ వార్డు అంగన్వాడి కేంద్రంలో పోషక విలువలపై అవగాహన

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ 11వ అంగన్వాడి కేంద్రం శివాజీ నగర్ లో, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ మన పరిసరాల్లో లభించే
తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, ముఖ్యంగా స్త్రీలు గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వయసు కాలపరిమితి చాలా ముఖ్యమని మరియు ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది, అలాగే బాల్య వివాహం వలన కలిగే నష్టాల గురించి ,బాల్యవివాహాలను ప్రోత్సహించే అటువంటి వారికి విధించేటువంటి శిక్షల గురించి తెలియజేయడం జరిగింది, అమ్మ మాట-అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం నుంచి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి చిన్నారులకు ప్రీస్కూల్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది, అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ విద్యను అభ్యసించినటువంటి చిన్నారుల యొక్క, తల్లిదండ్రుల యొక్క అభిప్రాయాన్ని కూడా తెలియపరచడం జరిగింది,ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్.కె నవీద్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల నుంచి అందించేటువంటి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ టీ. పద్మావతి ,ఆయమ్మ ఆసియా బేగం, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది




# మద్దిరాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

## ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం భౌతిక దాడులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు మండల పరిధిలో అక్రమ రవాణా పై పటిష్టనిగా ప్రజల వద్దకే పోలీసులు వెళ్లి సేవలు అందిస్తున్నాము జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

**మద్దిరాల నీలగిరి వార్త మే 30**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో జిల్లా ఎస్పీ తనిఖీలు నిర్వహించడం జరిగినది మద్దిరాల మండలం లోని స్థానిక పోలీస్ స్టేషన్ ను పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ సందర్భంగా జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ శుక్రవారం తనిఖీ చేశారు ముందుగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనంతో స్వాగతం తెలిపారు అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణం పరిసరాలు పరిశీలించి సిబ్బంది చక్కని యూనిఫామ్ క్రమశిక్షణ పోలీస్ పరికరాలను పరిశీలించారు సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగినది ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలి సూచించారు సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ నందు రికార్డుల నిర్వహణ ఆన్లైన్ ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించి ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారి సమస్యలు విని నమ్మకం (భరోసా) ధైర్యం కల్పించాలని సూచించారు ప్రాథమిక విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేసి ప్రజలకు విశ్వాసాన్ని కలిగించాలని అన్నారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల వద్దకే వెళ్లి పోలీస్ సేవలను అందించాలని అన్నారు పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న రికార్డ్స్ ను తనిఖీ చేసినారు కేసులు పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు మండల పరిధిలో తరచుగా నేరాలకు పాల్పడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై




పటిష్టంగా నిఘా ఉంచి బైండోవర్ చేయడం షీట్స్ నమోదు చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని సూచించారు సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించి మండల పరిధిలో ఎక్కువ సీసీ కెమెరాలు పెట్టడానికి గ్రామస్తులను చైతన్య పరచాలని తెలిపారు సమస్యలపై ఫిర్యాదులు అందుకున్న వెంటనే బాధితుల ఇంటికి వెళ్లి అక్కడి నుండే కేసులు నమోదు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు డిసిఆర్బీ సిబ్బంది అంజన్ రెడ్డి శేఖర్ రెడ్డి ఐటి కోర్ కానిస్టేబుల్ సురేందర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# మున్సిపల్ లో నేడు ఇందిరమ్మ చీరల పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

ేవరకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని 20 వార్డుల మహిళలు చీరల పంపిణీలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# అభివృద్ధి పనులకై నిధుల కొరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన నేతలు

## మంత్రిని కలిసిన హుజుర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,కౌన్సిలర్లు.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటి అభివృద్ధికి నిధులు కేటాయించాలని శుక్రవారం తెలంగాణ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని హుజూర్ నగర్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,కౌన్సిలర్లు కలిసారు. ఈ సందర్భంగా చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎండకాలంలో మున్సిపల్ పరిధిలో నీటి కొరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని,హుజుర్ నగర్ సమగ్ర అభివృద్ధి చేస్తున్నామని,రాబోయే రోజుల్లో మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,11వ,వార్డు కౌన్సిలర్ పులిచింతల వెంకట్ రెడ్డి,27వ,వార్డు కౌన్సిలర్ తండు ప్రసాద్,3వ,వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.




# నాని ప్రైవేట్ థియేటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

పెళ్లి రోజు, పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించడానికి మిని ఎసి థియేటర్ ను ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట పట్టణంలో కుడకుడ జడ్పీ హైస్కూల్ ఎదురుగా నాని ఎసి ప్రైవేట్ థియేటర్ మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోగుపర్తి శివ సాయి ఆధ్వర్యంలో ఎసి మిని ప్రైవేటు థియేటర్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు... ఎసి హోమ్ థియేటర్ చిన్న చిన్న ఫంక్షన్ లు చేసుకోవడానికి చాలా అనుకూలంగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్, ఇండేన్ గ్యాస్ యజమాని తోట శ్యామ్ ప్రసాద్ కమల దంపతులు, సుధాబ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, ఎండి పెద్దిరెడ్డి గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్ ,జూలకంటి నాగరాజు, డోకుపర్తి ప్రవీణ్, డోగుపర్తి మల్లేష్ ,సాయి తేజ రాచూరు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## అరుణ్ కుమార్ ని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న:

రామడుగు: నీలగిరి వార్త ప్రతినిధి

జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమించినందుకు అరుణ్ కుమార్ ని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెండవ సారి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించబడిన కొర్వి అరుణ్ కుమార్ ని రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరాం రెడ్డి రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన బిసి సెల్ అధ్యక్షులు పులి అంజనేయులు గౌడ్ శుక్రవారం అరుణ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం మైనారిటీ సెల్ అధ్యక్షులు మహ్మద్ తాజ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కొత్తపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్ కరీంనగర్ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం లావణ్య కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ మాజి అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అబ్దుల్ అమీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఎస్సై సంజీవరెడ్డి

రోడ్డు ప్రమాదాల పై అవగాహన...

గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, మే 29:



వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని గట్టుపల్ ఎస్సై సంజీవరెడ్డి సూచించారు. శుక్రవారం గట్టుప్పల్ కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు కళాబృందం చే పోలీసుల అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ?అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పోలీసులు కోరారు.ప్రస్తుతం ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా అధికమవుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దన్నారు.?"కల్తీ విత్తనాలకు మోసపోవద్దు -- ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించండి. రైతు జాగ్రత్తే"కల్తీ విత్తనాలకు మోసపోవద్దు -- ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించండి. రైతు జాగ్రత్తే పంటకు భద్రత అన్నారు.కల్తీ విత్తనాలు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి. మొలక శాతం తక్కువగా ఉండటం, దిగుబడి తగ్గిపోవడం, వ్యాధులు ఎక్కువగా రావడం వంటి సమస్యలు ఎదురవుతాయిని పలు సూచనలు చేశారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెరటు పల్లి సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు,ఏ,ఎస్ఐ ముత్యం రెడ్డి, ?ఉపసర్పంచులు ఖమ్మం లక్ష్మయ్య, బొట్టు శివ, పోలీస్ సిబ్బంది రాజు,సుదర్శన్,సత్యనారాయణ, నందిని, ఝాన్సీ రాణి మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.
?

## కోయ కాలు దగ్ధంతో భారీ అగ్ని ప్రమాదాలు.

కమాన్ పూర్ నీలగిరి వార్త ప్రతినిధి మే 29.



కోయ కాలు దగ్ధం చేయడం వల్ల భారీ ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమార స్వామి అన్నారు.రామగిరి మండలం కల్వ చర్ల గ్రామ గ్రామ పరిసర పంట పొలాల ప్రాంతాలలో గుర్తుతెలియని వ్యక్తులు కోయకాలు కాల్చడం వల్ల అగ్నిప్రమాదం సంభవించింది అని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలందరూ, రైతులు అప్రమత్తంగా ఉండాలని గ్రామపంచాయతీ తరఫున విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా పంట పొలాలకు వెళ్లే వారు అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎక్కడైనా మంటలు కనిపించినా లేదా అగ్నిప్రమాద సూచనలు ఉన్నా వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది గాని, సర్పంచ్ దృష్టికి తీసుకురావాలి అని పేర్కొన్నారు.అలాగే కోయకాలు , పంట వ్యర్థాలు కాల్చే రైతులు అత్యంత జాగ్రత్తలు పాటించాలని కోరడమైనది. నిర్లక్ష్యంగా నిప్పు పెట్టడం వల్ల పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలి అన్నారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుందామని సర్పంచ్ పేర్కొన్నారు.



# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి






రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

నీలగిరి వార్త ప్రతినిధి ఆసిఫాబాద్ ప్రతినిధి

వెంకటేష్ 29మే2026

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జిల్లా కలెక్టర్ కే. హరిత, ఎస్పీ నీతికా పంత్‌లతో కలిసి వందేమాతర గీతాలాపన, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పౌష్టికాహారం, ప్రజారోగ్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వైద్యపరంగా జిల్లాను అభివృద్ధి చేసి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో 464 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, జిల్లా అధికారులు ఒక్కొక్కరిని దత్తత తీసుకొని నెలకు సరిపడా మందులు, పౌష్టికాహారం అందించాలని తెలిపారు. దగ్గు, బరువు తగ్గుదల, ఆరోగ్య క్షీణత వంటి లక్షణాలున్నా సమాజం చిన్నచూపు చూస్తుందనే భయంతో చాలామంది బయటకు చెప్పకుండా మదనపడుతుంటారని, అలాంటి వారిని గుర్తించి అవగాహన కల్పించి సరైన వైద్యం అందించాలన్నారు. సకాలంలో చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని ప్రజలకు తెలియజేయాలన్నారు.యువత మాదకద్రవ్యాలకు, మత్తుకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నషా ముక్త్ భారత్ దిశగా అడుగులు వేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలకు స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు.జిల్లా అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమాజంలో జరిగే అరాచకాలపై మౌనంగా ఉండొద్దని, ప్రజా వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆకాంక్షిత జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ శాఖలవారీగా చేపడుతున్న సేవలు, సంక్షేమ, అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎస్పీ నీతికా పంత్ శాంతి భద్రతలు, మాదకద్రవ్యాల నియంత్రణ చర్యలపై వివరించారు.అంతకుముందు హెలికాప్టర్ ద్వారా జిల్లాకు చేరుకున్న గవర్నర్‌కు కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. రెడ్‌క్రాస్ సొసైటీలో సభ్యత్వం తీసుకున్న కలెక్టర్‌కు ధ్రువపత్రం ప్రదానం చేశారు. గవర్నర్, ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి జిల్లా అధికారులు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో మంద మకరంద్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్వో దాసరి వేణు, ఆర్డీవో లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.




## కొరటపల్లి అంగన్వాడి కేంద్రంలో మహిళా వారోత్సవాలు:

రామడుగు:నీలగిరి వార్త ప్రతినిధి



రామడుగు మండలం కొరుటపల్లి అంగన్వాడి కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొరుటపల్లి సర్పంచ్ మహేశ్వరి అధ్యక్షతన మహిళా వారోత్సవాలు ప్రోగ్రాం శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. మన కొరుటపల్లి అంగన్వాడీ కేంద్రంకు గర్భవతులు బాలింతలు పిల్లలు అందరూ తప్పకుండా హాజరు కావాలి సేవలు వినియోగించుకోవాలి మన అంగన్వాడీ కేంద్రం మంచి స్థాయిలో ఉండాలని సర్పంచ్ సూచించారు. అంగన్వాడి కేంద్రం కు తల్లులకు పిల్లలకు ఎలాంటి సహాయం కావాలి అన్నా చేస్తాను అని సర్పంచ్ మాట ఇచ్చారు. ఫ్రీ స్కూల్ పిల్లల హాజరు పెరగడానికి తనవంతు సహాయం చేస్తాను అని వారు అన్నారు. ఒక అంగన్వాడి కేంద్రం మంచి స్థాయిలో ఉండాలి అంటే అందరమూ తమ వంతు కృషి చేయాలి అని అన్నారు. అంగన్వాడి సెంటర్లో కనీస వసతులు ఏమైనా కరెక్టుగా లేకున్నా కూడా తమ వంతు సహాయం అందిస్తానని వారు తెలిపారు. సర్పంచ్ ఇంత బాగా సపోర్ట్ అందిస్తానని చెప్పటంత ప్రాముఖ్యత గురించి బాల్య వివాహాల గురించి 1000 డేస్ గురించి సఖి ఐసిపిఎస్ గురించి 181,1098 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి మొదలగు అంశాలపై వారు అవగాహన కలిగించారు.3-6 సంవత్సరాల పిల్లలందరినీ తప్పకుండా అంగన్వాడి కేంద్రంకే పంపించాలని వారు సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మహేశ్వరి సీడీపీఓ నరసింగ రాణి సూపర్వైజర్ రేణుక ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు హెల్త్ సిబ్బంది గ్రామ ప్రజలు అంగన్వాడి టీచర్ అమృత తల్లులు పిల్లలు అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్(SIR) మీద గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తాం...





- పోలింగ్ బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి.
- హుజురాబాద్ పార్టీ కార్యాలయంలో సర్ పై నాయకులకు అవగాహన కార్యక్రమం.
- ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,వొడితల ప్రణవ్ బాబు.

హుజురాబాద్ రూరల్, మే 29

నీలగిరి వార్త ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్ పై వాడ వాడల ప్రజలకు అవగాహన కల్పించి ముందుకు వెళ్లాలని దానికోసం పోలింగ్ బూత్ ఏజెంట్లు పకడ్బందీగా కృషి చేయాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సర్ కో ఆర్డినేటర్ (సమన్వయ గ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఉందని దాన్ని అ లాగే కొనసాగించాలని,( పజాస్వామ్యంలో ఓటు అనేది చాలా ముఖ్యమని సర్ పేరుతో బీజేపీ చేస్తున్న వాటిని కాంగ్రెస్ కార్యకర్తలుగా ప్రజల ఓటు హక్కు కాపాడాలని కోరారు .హుజురాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అన్ని పోలింట్ బూత్ లలో కాంగ్రెస్ నాయకు లు సర్ పై విస్తృతంగా ప్రచారం చేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ ఛైర్మన్ అంజలి ,కౌన్సిలర్లు,జిల్లా ఉపా ధ్యక్షు లు,ప్రధాన కార్యదర్శులు,దేవస్థాన చైర్మ న్లు,డైరె క్టర్లు,అన్ని మండలాల అధ్య క్షులు, అధ్యక్షురాల్లు,బ్లాక్ కాంగ్రెస్ బీసీ, ఎస్సీ,మైనారిటీ,సేవాదళ్,పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల గొంతు నొక్కేస్తున్న ఓసీ ఫోర్ దుర్గ (డి ఐ ఎం పి ఎల్) ప్రైవేట్ ఓబి కంపెనీ...?

**జీతాలు అడిగితే బెదిరింపులు... బోనసులు కోరితే ఉద్యోగాల నుంచి తొలగింపులా...?**

**ప్రశ్నించే హక్కు కార్మికుడి రాజ్యాంగం హక్కు... దానిని అణిచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమా...**

**కార్మికుల హక్కులపై యజమాన్యం నిరంకుశ వైఖరిపై తీవ్ర ఆగ్రహం...**

కర్నే బాబురావునీలగిరి వార్త ప్రతినిధి

భద్రాద్రి జిల్లా స్టాపర్ మే : 29

సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా ఓసి ఫోర్ దుర్గ( డి ఐ ఎం పి ఎల్) ఓబి కంపెనీ అనుబంధ కాంట్రాక్ట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులపై యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తోందని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. జీతాల ఆలస్యం, బోనస్ ఎగవేత, ప్రశ్నించిన వారిని విధుల నుంచి తొలగించడం వంటి ఘటనలతో కార్మికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది.

**జీతాలకు నెలల తరబడి నిరీక్షణ**

ప్రభుత్వ G.O ప్రకారం ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాల్సి ఉండగా, 12 నుంచి 20వ తేదీ వరకు జాప్యం చేస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. మార్చి నెలలో పెరగాల్సిన జీతాలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. "జీతం ఎప్పుడు?" అని అడిగితే "నన్నే ప్రశ్నిస్తావా?" అంటూ బెదిరించి పలువురిని విధుల నుంచి తొలగించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

**బోనస్‌కు ఎగనామం**

కొత్త టెండర్ వచ్చినప్పటికీ పాత కార్మికులకు రావాల్సిన బోనస్‌లపై యాజమాన్యం మౌనం వహిస్తోంది. "టెండర్ కోడ్ మారింది" అనే సాకుతో బోనస్ చెల్లించకుండా తప్పించుకుంటున్నారని పేమెంట్ ఆఫ్ బోనస్ యాక్ట్ 1965 ప్రకారం అర్హులైన ప్రతి కార్మికుడికి 8. 33% కనీస బోనస్ ఇవ్వడం తప్పనిసరి కాంట్రాక్టు మారిన ప్రిన్సిపాల్ ఎంప్లాయర్ అంటే సింగరేణి యాజమాన్యం బాధ్యత వహించాలి అని కార్మికులు, కార్మిక సంఘాల నేతలు మండిపడ్డారు.

**కార్మికుల ఐక్యతకు గండి**

మస్టర్ల ఆశ చూపి కొందరు కార్మికులతో ఇతరులపై చాడీలు చెప్పిస్తూ ఐక్యతను దెబ్బతీస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరికొందరిని బాడీగార్డులుగా మార్చుకుని వ్యక్తిగత పనులు చేయించుకోవడం, కంపెనీ విషయాలను చేరవేసే ఇన్‌ఫార్మర్లుగా వాడుకోవడం పరిపాటిగా మారిందని కార్మికులు చెబుతున్నారు.

**స్థానికులకు తీరని అన్యాయం**

సింగరేణి కోసం ఇళ్లు, వ్యవసాయ భూములు కోల్పోయిన స్థానికులకు, మాజీ సింగరేణి కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, పొరుగు రాష్ట్రాల నుంచి తక్కువ వేతనాలకు కార్మికులను తీసుకొస్తున్నారని ఆరోపిస్తున్నారు. హాఫ్ లోడింగ్ పనుల్లో అనుభవం ఉన్న స్థానిక డ్రైవర్లు, ఆపరేటర్లను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు.




**విచారణ లేకుండానే తొలగింపు**

వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకున్నాడంటూ ఒక కార్మికుడిపై తప్పుడు నిందలు మోపి, ఎలాంటి విచారణ లేకుండా ఉద్యోగం నుంచి తొలగించి రోడ్డుపాలు చేశారని తోటి కార్మికులు తెలిపారు. రీ-జాయినింగ్ పేరుతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

**కార్మిక సంఘాల హెచ్చరిక**

ఈ నేపథ్యంలో కార్మిక సంఘాలు యాజమాన్యాన్ని తీవ్రంగా హెచ్చరించాయి. కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రశ్నించిన వారిపై కక్షసాధింపు కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశాయి. పెండింగ్ జీతాలు, బోనస్‌లు వెంటనే చెల్లించాలని, అక్రమ తొలగింపులు నిలిపివేయాలని డిమాండ్ చేశాయి. ఈ వ్యవహారంపై సింగరేణి యాజమాన్యం, లేబర్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని స్థానికులు, కార్మికులు కోరుతున్నారు.

# బిజీగీర్ షరీఫ్ దర్గా ను దర్శించుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..





జమ్మికుంటనీలగిరి వార్త ప్రతినిధి.

బిజీగిర్ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గం శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పిం చారు. మత గురువు మౌలానా యాసీన్, ప్రత్యేక ప్రార్థనలు చేశారు ,అనంతరం దర్గా కమిటీ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి,కి గ్రామ సర్పంచ్ రాచపల్లి వనజ-రాజయ్య, గంగ్రపల్లి సర్పంచ్ తోట కవిత- లక్ష్మణ్ , బిఆర్ఎస్ నాయకులు పిట్టల రమేష్, పొనగంటి సంపత్ ,పొనగంటి రాము, చీలుమల్ల రామస్వామి, శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సమీర్, మహమ్మద్ రఫీ ,దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యనిర్వహణ అధ్యక్షుడు మొహమ్మద్ తోఫిక్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు సర్వర్,షా హుస్సేన్, ,మొహమ్మద్ ఇర్ఫాన్, హుస్సేన్, మహమ్మద్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు..

# రైతులను వంచించడమే 'ప్రజా పాలన' నా?





**- కొనుగోలు కేంద్రాల్లో ముక్కిపోతున్న వడ్లు**

**స్థానిక మంత్రికి రైతుల కష్టాలు పట్టవా? ఒక్క పూట వచ్చి చూసే తీరిక లేదా అని ధ్వజం**

**బీఆరెస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

ములుగు నీలగిరి వార్త ప్రతినిధి :

రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూ క్షేత్రస్థాయిలో అన్నదాతలను వంచించడమే ప్రస్తుత ప్రభుత్వ "ప్రజా పాలన" నా? అని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏటూరు నాగారంలోని వరి ధాన్యం ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు ఆయన సందర్శించి, గత 40 రోజులుగా ధాన్యం అమ్ముడుపోక నిరీక్షిస్తున్న స్థానిక రైతుల ఇబ్బందులను, వారి ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మీడియాతో మాట్లాడుతూ స్థానిక మంత్రి మరియు అధికార యంత్రాంగం వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క మాటలకే పరిమితం చేతల్లో శూన్యం స్థానిక మంత్రి అధికారంలో ఉండి ఏవేవో పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారే తప్ప, ఇక్కడ రైతులు పడుతున్న అసలు ఇబ్బందులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురువారం రోజు ఈ ప్రాంతానికి వచ్చిన మంత్రి సీతక్క ఒక్క పూటైనా ఈ కొనుగోలు కేంద్రానికి వచ్చి రైతుల పరిస్థితిని కళ్లారా చూసే తీరిక లేదా? అని ప్రశ్నించారు. వచ్చి చూడకుండానే వెళ్ళిపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులకు పైగా ధాన్యం నిల్వలు పేరుకుపోయి, అకాల వర్షాలకు తడిసి వడ్లన్నీ నల్లబడిపోతున్నాయని, ముక్కిపోతున్నాయని లక్ష్మణ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. "రైతు పండించిన పంట కళ్ల ముందే పాడవుతుంటే, ఈ వడ్లను కొనే నాథుడే లేడా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రజా పాలన పేరిట రైతులను అగచాట్ల పాలు చేయడం సరికాదని, తక్షణమే కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు, పాలకులు స్పందించి యుద్ధప్రాతిపదికన తూకాలు వేసి మిల్లులకు తరలిం చకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని కాకులమర్రి లక్ష్మణ్ బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండీకి ఐఎన్టీయూసీ ఘనస్వాగతం

**కార్మిక సమస్యలపై వినతి**

కమాన్ పూర్ నీలగిరి వార్త ప్రతినిధి మే 29.

సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి (ఐఏఎస్) గురువారం ఆర్జీ2 ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్జీ3 ఏరియా పరిధిలోని ఓసీ1 ఐఎన్టీయూసీ శాఖ ఆధ్వర్యంలో, ఆ సంఘం కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ నేతృత్వంలో సీఎండీకి ఘనస్వాగతం పలికారు. గడ్డం తిరుపతి యాదవ్ సీఎండీకి పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఓసీ1 మరియు కంపెనీలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరిస్తూ సీఎండీకి వినతిపత్రం అందజేశారు. సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి స్పందిస్తూ తిరుపతి యాదవ్‌ను శాలువాతో సన్మానించి, కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసీ1 పిట్ కార్యదర్శి తోకల ప్రవీణ్ రెడ్డి, ఎం. ప్రభాకర్ రెడ్డి, రాజన్న, ఎం. నరేష్ కుమార్, కిషన్ నాయక్, సదానందం, వెంకట్రాజం తదితర ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భూములు అన్ని ప్రాంతం కాకుండా రక్షించేందుకే కౌలు.

కమాన్ పూర్ విజయభారతి మే 29.

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చేసేందుకే రైతులకు కౌలుకు ఇవ్వడం జరిగిందని ఆలయ చైర్మన్ కొప్పుల సత్యనారాయణ గౌడ్, ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్ తెలిపారు. శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం సుందిల్ల శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం యొక్క భూములు గత కొన్ని సంవత్సరముల నుండి అన్యాక్రాంతం అయిన భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశానుసారం సర్వే చేయించడం జరిగింది. ఇట్టి భూములను బహిరంగ వేలం ద్వారా కౌలు రైతులకు కౌలుకు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోదేవాదాయ శాఖ అధికారి మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ కోరుకొప్పుల సత్యనారాయణ గౌడ్ ధర్మకర్తలు రాజిరెడ్డి రవి సమ్మయ్య హేమలత శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి నిర్వహనాదికారి రాజుకుమార్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## మధ్యవర్తులను నమ్మొద్దు జిల్లా కలెక్టర్

**తడిసిన ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేస్తాం**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త ప్రతినిధి

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధర (మీస్రా)తో కొనుగోలు చేస్తాం తడిసిన ధాన్యానికి నాణ్యత ప్రమాణాల్లో సడలింపుతో ప్రత్యేక చర్యలు రైతులు ఎలాంటి అపోహలు నమ్మవద్దు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది రైతులకు నమ్మకం కలిగించే విధంగా మీడియా సహకారం అవసరం కలెక్టర్ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 35 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జిల్లాలో ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉంది వరి కొనుగోళ్ల కోసం అవసరమైన అన్ని కేంద్రాలు సిద్ధం ఇతర జిల్లాల్లో కొనుగోళ్లు పూర్తయినా నాగర్‌కర్నూల్‌లో ఇంకా కోతలు కొనసాగుతున్నాయి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహిస్తాం జిల్లాలో మొక్కజొన్న దిగుబడి భారీగా పెరిగింది -- కలెక్టర్ ఎకరానికి 50 నుంచి 60 టన్నుల వరకు మొక్కజొన్న దిగుబడి ఇప్పటివరకు 1,75,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు మొక్కజొన్న నిల్వలకు జిన్నింగ్ మిల్లుల్లో ప్రత్యేక ఏర్పాట్లు అవసరమైతే ఫంక్షన్ హాళ్లను తాత్కాలిక గోదాములుగా వినియోగిస్తాం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు తావులేకుండా కఠిన పర్యవేక్షణ రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చు తూకం, నిల్వ, రవాణా ప్రక్రియలో పారదర్శక విధానాలు అమలు మధ్యవర్తుల జోక్యాన్ని అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, తాత్కాలిక వసతులు కల్పిస్తున్నాం మండల స్థాయి అధికారులు ప్రతి రోజు కొనుగోళ్లను పర్యవేక్షిస్తారు రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది వరి, మొక్కజొన్న కొనుగోళ్లకు అవసరమైన గన్ని బ్యాగులు పూర్తిగా అందుబాటులో ఉన్నాయి అవసరానికి 20 శాతం అదనపు గన్ని సంచుల స్టాక్ సిద్ధంగా ఉంది రైతుల ధాన్యం కొనుగోలుకు సంచుల కొరత లేదు జిల్లా కలెక్టర్



# వర్చ్యువల్ మహానాడును విజయవంతం చేసిన తాళ్లపూడి టీడీపీ, యువగళం శ్రేణులు

**కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి :తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు' కార్యక్రమాలను ఈసారి సరికొత్తగా వర్చ్యువల్ విధానంలో తాళ్లపూడి మండలంలో అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించారు. యువగళం సభ్యుల చొరవ, సహకారంతో రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాలు అద్భుత విజయవంతమయ్యాయని యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర పేర్కొన్నారు.కల్యాణ మండపం వేదికగా రెండు రోజుల పండుగతాళ్లపూడి మండలం బల్లిపాడులోని 'కాకర్ల కల్యాణ మండపం' వేదికగా క్లస్టర్-2 మహానాడు కార్యక్రమాలను రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానాడు ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను యువగళం నాయకుడు సత్యేంద్రను, అలాగే మహానాడు నిర్వహణకు ఉచితంగా వేదికను అందించిన కాకర్ల శ్రీనివాస్‌ను పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించాయి.నాయకుల కృతజ్ఞతలు -- ప్రముఖుల హాజరుఈ సందర్భంగా కాకర్ల సత్యేంద్ర మాట్లాడుతూ... క్లస్టర్-2 మహానాడు నిర్వహణ బాధ్యతలను తనకు అప్పగించిన మండల టీడీపీ అధ్యక్షులు సిద్ధా దుర్గారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజుల పాటు రాత్రింబవళ్లు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యువగళం నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. "టీడీపీ కుటుంబం అంతా కలిసి జరుపుకునే ఈ పెద్ద పండుగకు పార్టీ పెద్దలు అచ్చిబాబు, ఎమ్మెల్యే ముప్పిడి, ద్విసభ్య కమిటీ సభ్యులు



కంటమని రామకృష్ణ, జొన్నలగడ్డ చౌదరి వంటి ప్రముఖులు హాజరుకావడం మాకెంతో ఉత్సాహాన్నిచ్చింది."కాకర్ల సత్యేంద్ర ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు - అమరనేతలకు నివాళులుమహానాడు వేడుకల్లో భాగంగా చిన్నపిల్లలతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇదే వేదికపై పార్టీ కోసం సేవలు అందించి కన్నుమూసిన దివంగత టీడీపీ నేతలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం కవరేజ్ కోసం విచ్చేసిన మీడియా ప్రతినిధులను కూడా ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రత్యేకంగా ఆదరించి, సత్కరించారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంత్రాలయం,మాధవరం లో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం.

**మంత్రాలయం,మే 29 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలంలోని మంత్రాలయం, మాధవరం గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ రాజేశ్వరి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్లు సుమిత్రమ్మ,వీర గోవిందమ్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ రాజేశ్వరి మాట్లాడుతూ సీఎస్ఓ చట్టం, పీసీఎంఏ చట్టం, ఆర్టీఈ చట్టాల గురించి మహిళలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. బాల్య వివాహాల నివారణ,పిల్లల హక్కులు, నిర్బంధ విద్య ప్రాముఖ్యతను వివరించామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత, కెరీర్ మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించామని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్వేత, గ్రామ మహిళలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి





**రెండవ వారం ప్రత్యేక పిజిఆర్ఎస్ లో 34 అర్జీలు స్వీకరణ**

**- జాయింట్ కలెక్టర్ వై మేఘా**

**- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గ స్థాయి 2వ వారం ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమని శుక్రవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఆర్డీవో కె ఆనందరావు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారుపరిష్కారం కానీ సమస్య అంటూ ఏదీ ఉండదని, ప్రతి సమస్యకు ఎక్కడో ఒకచోట పరిష్కారం లభించే అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు.

ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ. ప్రజలు వివిధ సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా స్థానిక స్థాయిలోనే పరిష్కారం చూపించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పరిష్కారం కాని అర్జీల విషయంలో సంబంధిత కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలని, ప్రజలకు స్పష్టత ఇవ్వడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలు, కలెక్టరేట్, కొన్ని సందర్భాల్లో మంగళగిరిలోని పార్టీ కార్యాలయాల వరకు వెళ్లాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజా ఫిర్యాదులు పూర్తిస్థాయిలో పరిష్కారం కావాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అధికారులను కోరారు. సమస్యలపై పూర్తి అవగాహన లేకుండా కేవలం ఎండార్స్‌మెంట్ ఇవ్వడం వల్ల ప్రజలకు ప్రయోజనం ఉండదని అన్నారు. డ్రైనేజ్, రెవెన్యూ వంటి సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా వేగంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. మొదటి వారంలో 70 అర్జీలు స్వీకరించగా వాటికి నోటీసులు జారీ చేసినట్లు, కొన్ని సమస్యలు పరిశీలన దశలో ఉండగా మరికొన్ని సంబంధిత శాఖల నివేదికల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ వారం కొత్తగా 34 అర్జీలు స్వీకరించినట్లు వెల్లడించారు. మూడోవ వారం పి జి ఆర్ ఎస్ నాటికి 100 శాతం పరిష్కారం చూపాలని కోరారు.

# వీ.తిమ్మాపురం గ్రామంలో ఈదురు గాలులు వాన బీభత్సవం.

**మంత్రాలయం మే 29 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలం వీ. తిమ్మాపురం గ్రామంలో ఈదురు గాలులు వాన బీభత్సం సృష్టించింది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఈ ఈదురు గాలులు గాను పెద్ద చెట్లు కొమ్మలు విరిగి కరెంటు తీగలపై పడడంతో కరెంటు తీగలు తెగిపడ్డాయి.అలాగే ఇళ్ల కప్పులపై కరెంట్ తీగలు తెగి ప్రమాదకరంగా వేలాడుతుండడంతో ఏ క్షణమైనా ప్రమాదం జరగవచ్చునని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అందువలన వెంటనే విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ తీగలను సరిచేసి గ్రామ ప్రజల ప్రాణాలను కాపాడాలని విద్యుత్ అధికారులను సంబంధిత అధికారులను గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.






# ఆర్టీసీ ఉద్యోగులు తమ ఆరోగ్యంపై భద్రత చర్యలు తీసుకోవాలి

**కొవ్వురు వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : నిరంతరం ప్రయాణికులకు సురక్షిత ప్రయాణాన్ని అందించే ఆర్టీసీ ఉద్యోగులు వారి ఆరోగ్యాల పట్ల తగిన భద్రతా చర్యలను పాటించవలసిన ఆవశ్యకత ఉన్నదని ఏలూరు డిస్పెన్సరీ డాక్టర్ పి విహారి అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు ఆర్టీసీ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. విహారి మాట్లాడుతూ కార్మికులకు నిత్య జీవితంలో ఆరోగ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలు,మరియు వివిధ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై సుదీర్ఘంగా, అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ అభిరాం నాయక్,, గ్యారేజ్ అధికారి సునయన ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు



# గ్రామఅభివృద్ధికిపి.జి.ఆర్.ఎస్. లో వినతిపత్రం అందజేసిన జనసేన నాయకుడు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామ జనసేన నాయకుడు గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, ఐ పంగిడి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరుతూ జనసేన పార్టీ నాయకుడు డి.ఎన్.ఎల్. ప్రసాద్ శుక్రవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.గ్రామంలో అత్యంత అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ఆయన ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్మశాన వాటిక నిర్మాణం:లి గ్రామంలో సరైన స్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆధునిక వసతులతో కూడిన స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కోరారు. పార్క్ ఏర్పాటు:లి గ్రామస్తుల ఆహ్లాదం, పిల్లల వినోదం కోసం గ్రామంలో ఒక అందమైన పార్కును అభివృద్ధి చేయాలన్నారు. లి ఈఎస్ఐ (జూ×) హాస్పిటల్:లిలి స్థానిక కార్మికులు, పేద ప్రజల వైద్య అవసరాల నిమిత్తం ఐ పంగిడి గ్రామానికి ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.




## వర్చ్యువల్ మహానాడును విజయవంతం చేసిన తాళ్లపూడి టీడీపీ, యువగళం శ్రేణులు

**కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి:తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు' కార్యక్రమాలను ఈసారి సరికొత్తగా వర్చ్యువల్ విధానంలో తాళ్లపూడి మండలంలో అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించారు. యువగళం సభ్యుల చొరవ, సహకారంతో రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాలు అద్భుత విజయవంతమయ్యాయని యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర పేర్కొన్నారు.కల్యాణ మండపం వేదికగా రెండు రోజుల పండుగలిలితాళ్లపూడి మండలం బల్లిపాడులోని 'కాకర్ల కల్యాణ మండపం' వేదికగా క్లస్టర్-2 మహానాడు కార్యక్రమాలను రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానాడు ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను యువగళం నాయకుడు సత్యేంద్రను, అలాగే మహానాడు నిర్వహణకు ఉచితంగా వేదికను అందించిన కాకర్ల శ్రీనివాస్‌ను పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించాయి.నాయకుల కృతజ్ఞతలు -- ప్రముఖుల హాజరులిలిఈ సందర్భంగా కాకర్ల సత్యేంద్ర మాట్లాడుతూ... క్లస్టర్-2 మహానాడు నిర్వహణ బాధ్యతలను తనకు అప్పగించిన మండల టీడీపీ అధ్యక్షులు సిద్ధా దుర్గారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజుల పాటు రాత్రింబవళ్లు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యువగళం నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.ი "టీడీపీ కుటుంబం అంతా కలిసి జరుపుకునే ఈ పెద్ద పండుగకు పార్టీ పెద్దలు అచ్చిబాబు, ఎమ్మెల్యే ముప్పిడి, ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమని రామకృష్ణ, జొన్నలగడ్డ చౌదరి వంటి ప్రముఖులు హాజరుకావడం మాకెంతో ఉత్సాహాన్నిచ్చింది."ი లికాకర్ల సత్యేంద్రలి ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు - అమరనేతలకు నివాళులులిమహానాడు వేడుకల్లో భాగంగా చిన్నపిల్లలతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇదే వేదికపై పార్టీ కోసం సేవలు అందించి కన్నుమూసిన దివంగత టీడీపీ నేతలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం కవరేజ్ కోసం విచ్చేసిన మీడియా ప్రతినిధులను కూడా ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రత్యేకంగా ఆదరించి, సత్కరించారు.




# రంగు రంగు బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల ను మోసం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### విద్యా అధికారి చర్యలు శూన్యం

### వేములవాడ బిఆర్ఎస్వి నాయకులు పోతు అనిల్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్వి నాయకులు పోతు అనిల్ మాట్లాడుతూ రంగు రంగు బ్రోచార్లు తయారు చేసి ఐఐటి. ఇతర విద్యా బోధనలు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసంచేస్తున్నాయిని కనీస వసతులు కల్పించకుండా ఆకర్షనియమైనా పేర్లు పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తుంటే అధికారులకు కనిపించడం లేదాని విద్యను వ్యాపార ధోరణిలా చేస్తుంటే మండల విద్యా అధికారి మాత్రం ఒక్కనాడు పాఠశాలల పాపాన పోలేదు ప్రతి ప్రైవేట్ పాఠశాలలు ఫీజ్ బోర్డు ఉపాధ్యాల విద్యా అర్హతలు బోర్డులు ఉంటేనే పాఠశాలలకు పర్మిషన్ ఇవ్వాలిని కనీసం ఆట స్థలం లేకుండా వున్న పాఠశాలల పర్మిషన్ రద్దు చేయాలని మాట్లాడారు ఇచ్చట బిఆర్ఎస్ యూత్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# వేములవాడ రూరల్ బీజేపీ ఆధ్వర్యంలో 'ఎస్ఐఆర్' అవగాహన సదస్సు.. ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి!

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎస్ఐఆర్' ప్రోగ్రాంపై పార్టీ కార్యకర్తలకు శనివారం ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాటి సురేంద్ర రావు మాట్లాడుతూ.. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న బోగస్ ఓట్లను గుర్తించి, వాటిని వెంటనే తొలగించేలా బూత్ అధ్యక్షులు, బీఎల్ఏ-2 (దీూూ2)లతో పాటు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా రైతులకు జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ వేములవాడ రూరల్ బీజేపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు విషయమై తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసి 10 రోజులు గడుస్తున్నా, అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రస్తుతం వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఐకేపీ కేంద్రాల్లోని పూర్తి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు జంకె మధు, సండే సారి మల్లికార్జున్, మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, నల్ల వెంకటరెడ్డి, నాయకులు లింగంపల్లి కిషోర్, జంగం వంశీ, సామోజి గౌతమ్, కొత్తపల్లి గంగాధర్, సారా నర్సయ్య, లింగంపల్లి రాజు, లింగంపల్లి రవీందర్, నేదురి లక్ష్మణ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# సిరిసిల్ల మున్సిపల్ 27 వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన కేటీఆర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### రాజన్న సిరిసిల్ల జిల్లా

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శు క్రవారం రోజు ఉదయం గుండెపోటుతో మృతి చెందిన సిరిసిల్ల 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ భౌతికకాయానికి నివాళులర్పించారు

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించితన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కాసర్ల పద్మ కి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి వైస్ చైర్మన్ సందీప్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# మహిళల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా పథకాలు అమలు

### రాష్ట్రంలో ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజ్ కింద 57 వేల కోట్ల రుణాలు పంపిణీ చేశాము

### -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద మెగా బ్యాంక్ లింకేజీ రుణాల మేళా

### హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### బ్యాంక్ లింకేజ్ రుణాలు, ధాన్యం కొనుగోలు కమిషన్ చెక్కుల పంపిణీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద మహిళా స్వయం సహాయక సభ్యులకు బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్కే ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

337 సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 40 కోట్లు, ఎఫ్ పీసీ, ఎఫ్ పీజీ సీఐఎఫ్ కింద 42 సంఘాలకు రూ.1 కోటి ఐదు లక్షలు, శ్రీనిధి రూరల్ కింద 278 సంఘాలకు రూ.7 కోట్ల 13 లక్షలు, బ్యాంక్ లింకేజీ మెప్మా రుణాలు 55 సంఘాలకు రూ.6 కోట్ల 33 లక్షలు, శ్రీ నిధి మెప్మా 61 సంఘాలకు రూ. కోటి 50 లక్షల విలువైన చెక్కులను మహిళా సంఘాల బాధ్యులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే సంఘాలకు రూ.11,36,113 కమిషన్ చెక్కును అందజేశారు. స్టాళ్లు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మార్చి 6 వ తేదీన 99 రోజుల కార్యాచరణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై వివరించడం.. భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు కార్యక్రమం కోసం ప్రభుత్వం ఈ కార్యాచరణ అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు 57 వేల కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలు మంజూరు చేశామని వెల్లడించారు. రుణాలకు సంబంధించిన వడ్డీని తిరిగి చెల్లించామని తెలిపారు. ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రజా ప్రభుత్వం వివిధ పథకాలు, రుణాలను మంజూరు చేస్తుందని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 60 శాతం మహిళల సంఘాలకే ఇచ్చామని తెలిపారు. ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజలను, మహిళలను భాగస్వాములను చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని, సిరిసిల్ల లో 37వేల మందికి ఇస్తున్నామని వెల్లడించారు. రెండో దశలో కోటి చీరలకు ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. మహిళా సంఘాలకు మంజూరు చేసిన బస్సులతో ప్రతి నెలా రూ.68 వేల ఆదాయం వస్తుందని వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఉత్తమ పనితీరుతో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మహిళా సంఘాలకు ఆధ్వర్యంలో ఎరువుల షాపు లు ఇవ్వాలని, మహిళా సంఘాలకు ప్రతి మండలానికి ఒక రైస్ మిల్లు ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్ లలో ఉచిత ప్రయాణం పథకం కేరళలో కూడా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. చక్కటి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. రైతులకు ఒకే సారి రూ. రెండు లక్షల రుణ మాఫీ చేశామని, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణాలకు రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించడం ఎక్కడా లేదని స్పష్టం చేశారు. వచ్చే నెల జూన్ 2వ తేదీ తరువాత మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళలు రాజకీయ రంగంలోకి కూడా రావాలని సూచించారు. మన జిల్లా అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపి మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మార్చి 6 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. 10 థీమ్ లతో 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంక్షేమ వారోత్స వాల్లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన, మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధము పరిష్కారాల చట్టం 2013 వివిధ అంశాలపై అవగాహన కల్పించామని వెల్లడించారు. జిల్లాలోని మహిళా సంఘాలు తీసుకుంటున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి వైపు ఉపయోగించాలని పిలుపు నిచ్చారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఎన్ పీఏ తక్కువగా ఉందని తెలిపారు. మన జిల్లా నుంచి ఉత్తమ అవార్డ్ తీసుకున్నామని గుర్తు చేశారు. బ్యాంక్ రుణాలను తినుబండారాలు, కిరాణా షాప్, మగ్గం వర్క్, ఇతర ఉపాధి పొందే వాటి కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ప్రభుత్వ సబ్సిడీ పథకాలు ఉన్నాయని, వాటి వివరాలు సంబంధిత శాఖల వద్ద పొందాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో ఆయా మండలాలకు కేటాయించిన బస్సులతో ప్రతి నెలా ఆదాయం వస్తుందని వివరించారు. సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని, విజయవంతంగా కొనుగోలు చేస్తున్నారని వెల్లడించారు. వృద్ధ మహిళలు, కిశోర బాలికలకు మహిళా సంఘాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాంక్ ల కార్యకలాపాలు, అకౌంట్ తీయడంపై అవగాహన కిశోర బాలికలకు వస్తుందని, వారు సామాజిక అంశాలు, స్వయం సమృద్ధి తదితర అంశాలపై చర్చా చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం మహిళలే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని, స్కూల్ యూనిఫాంలు కుట్టించే బాధ్యత, అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులు మహిళా సంఘాలతో చేయించామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏమైనా స్వయం ఉపాధి ఆలోచనలు, ఇతర సహాయం కోసం అధికార యంత్రాంగం సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు, వీర్నపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థల పరిశీలనలో అటవీశాఖ, సింగరేణి అధికారులు.

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఉపరితల గని విస్తరణకు సంబంధించి సేకరించాల్సిన అటవీ భూమికి బదులుగా సమాన విస్తీర్ణంలో పరిహార అటవీ పెంపకం అటవీ ఇతర భూమి కేటాయింపు పై డి.ఎఫ్.ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఐ.ఎఫ్.ఎస్ మరియు సింగరేణి అధికారులు శుక్రవారం స్థల పరిశీలన నిర్వహించారు. ఈ పరిహార అటవీ పెంపకానికి అనుకూలంగా శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ ఉపరితల గని, డంప్ యార్డ్ కోసం సింగపూర్ గ్రామంలో సింగరేణి సంస్థ సేకరించిన డంప్ స్థలం ప్రతిపాదించారు. ఆ భూమి భౌగోళిక స్థితి, విస్తీర్ణం, మట్టిగుణాలు, నీటి లభ్యత, చేరుకునే సౌకర్యాలు, భవిష్యత్ అటవీ అభివృద్ధి అవకాశాలు వంటి అంశాలను అధికారుల బృందం, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సంబంధిత అధికారులు పరిశీలించారు. పరిశీలన అనంతరం అటవీ శాఖ అధికారులు భూమి అనుకూలత పై తమ సాంకేతిక అభిప్రాయాలను వెల్లడించారు. అవసరమైన ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు, పర్యావరణ నిబంధనలను పాటిస్తూ తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణి సంస్థ గనుల విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తు చట్టపరమైన అన్ని అనుమతులు పొందిన అనంతరం మాత్రమే పనులు కొనసాగిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జీ.ఎం జీ.ఎల్ ప్రసాద్, డి.జి.ఏం సర్వే దేశాయ్, ఆర్.కే.ఓ.సి మేనేజర్ పంకజ్, ఫారెస్ట్ అధికారి నవీన్, ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, జూనియర్ సర్వే ఆఫీసర్ నరేష్, ఇతర ఉన్నతాధికారులు, అటవీ అధికారులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత - జిఎం రాధాకృష్ణ.

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన శుక్రవారం గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి యూనియన్ నాయకులతో 18వ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యలను బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణపూర్ సెక్రటరీ అక్బర్ అలీ కలిసి జి.ఎం ఎన్. రాధాకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జి.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని స్పష్టం చేశారు. గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు, ఇప్పటి వరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో మునుముందు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.కె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐ.ఈ.డి కిరణ్ కుమార్, డీజీఎం వర్క్ షాప్ దూప్ సింగ్, డి.వై.పి.ఎం సందీప్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్, ఏఐటీయూసీ జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, సీనియర్ అధికారులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ ప్రాథమిక విద్య కు ఆరు పాఠశాలలు ఎంపిక

**నీలగిరి వార్త నేలకొండపల్లి మే 29....**

నేలకొండపల్లి మండలం లో పూర్వ ప్రాథమిక విద్య కు మండలంలో ఆరు పాఠశాలలను ఎంపిక చేసినట్లు నేలకొండపల్లి మండల విద్యాశాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం లో పూర్వ ప్రాథమిక విద్య కోసం మండలంలో భైరవునిపల్లి, రాయగూడెం, చెరువుమాధారం, పైనంపల్లి, నాచేపల్లి, నేలకొండపల్లి ఎస్సీ, బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల లను ఎంపిక చేసినట్లు తెలిపారు. నాలుగేళ్ల చిన్నారుల కు ఫ్రీ ప్రైమరీ తరగతులు బోధించనున్నారు. నూతన విద్యా సంవత్సరంలో వాటిని ప్రారంభించే పాఠశాలలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. ప్రతీ పాఠశాలకు ఒక పరిశీలకులు, ఒక ఆయా లను నియమించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాల లకు అవసరమైన ఫర్నీచర్,ఇండోర్, ఆవుట్డోర్, ఆట వస్తువులు ఆకట్టుకునే విధంగా గదులను రంగులతో తీర్చిదిద్దటం, ఆటా, పాటలతో బోధన కు అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేసేందుకు నిధులు మంజూరు చేస్తారన్నారు. కావునా ప్రాథమిక విద్య ను చిన్నారులు వినియోగించుకునేలా తల్లిదండ్రులు చూడాలని కోరారు.



# ఐకేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత... !

## గ్రామదీపికలను..ఏపీయం అసభ్యపదజాలంతో దూషించారని ఆరోపణ...

## కార్యాలయం గేట్ వద్ద ధర్నాకు దిగిన గ్రామదీపికలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

నేలకొండపల్లి మండలం లో గ్రామదీపికల ను ఏపీఎం అసభ్య పదజాలంతో దూషించారని...మండల మధర్ థెరిస్సా (ఐకేపీ) కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామదీపికలు ధర్నా నిర్వహించారు. ఆరుపులు, కేకలతో కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామదీపికలు నిరవదిక సమ్మె చేస్తున్న వారి గురించి స్థానిక ఐకేపీ ఏపీయం కె.సురేందర్ కార్యాలయంలో గ్రామదీపికల గురించి అసభ్యంగా మాట్లాడారని...గ్రామదీపికలకు సమాచారం అందింది. దీంతో వారంతా ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీయం ను ప్రశ్నించారు. తాను ఎవరిని కించపరిచే విధంగా అనలేదన్నారు. దీంతో గ్రామదీపికలు నిలదీశారు. ఇరువర్గాల మధ్య 'తీవ్ర స్థాయిలో వివాదం జరుగుతుండగా......కార్యాలయం సిబ్బంది కిటికల నుంచి వీడియో లు తీయటం తో మరింత కోపాద్రిక్తులైయ్యారు. ఆరుపులు, కేకల మధ్య కార్యాలయం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కార్యాలయం ప్రధాన గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం కె. సురేందర్ మాట్లాడారు... తాను అలా అనలేదని...ఒకవేళ అన్నట్లుగా భావించి ఉంటే క్షమాపణ చెబుతున్నా అన్నారు. దీంతో ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా గ్రామదీపికల సంఘం జిల్లా నాయకురాలు రాజపుత్ర పార్వతీబాయి మాట్లాడారు...తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.





# శ్రీ నాగ దుర్గమ్మ తల్లి జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం గ్రామంలో శ్రీ నాగదుర్గమ్మ తల్లి జాతర సందర్భంగా ఆదివారం ట్రాఫిక్ మళ్ళించామని ఎస్సై నరేంద్ర తెలిపారు ఆదివారం ఉదయం 05:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు ట్రాఫిక్ నిబంధనలు. ఉంటాయని పంగిడి టు నిడదవోలు వెళ్ళు లారీలు, భారీ వాహనాల రాకపోకలు కొవ్వూరు వయా సీతంపేట మీదుగా వెళ్ళవలెను.నిడదవోలు టు పంగిడి వైపు వెళ్లు లారీలు, భారీ వాహనాలు సమిశ్ర గూడెం, విజ్జేశ్వరం వయా కొవ్వూరు మీదుగా వెళ్ళవలెను.చిక్కాల టు అమ్మిగుంట నుండి నిడదవోలు వైపు వెళ్ళు లారీలు, భారీ వాహనాలు చిక్కాల నుండి తాడిమళ్ళ వయా నిడదవోలు వెళ్ళవలెను.అదేవిదంగా నిడదవోలు నుండి చాగల్లు వెళ్లే కార్లు దారవారం, మార్కొండపాడు రైల్వే గేట్ మీద గా , చాగల్లు వెళ్ళవలెను.చాగల్లు నుండి నిడదవోలు వెళ్లే కార్లు ఉన్నగాట్ల, కలవలపల్లి మీద గా నిడదవోలు వెళ్ళవలెను.బ్రాహ్మణగూడెం జాతర సందర్భంగా ఊరు లో ప్రజలు ఎక్కువ రోడ్ మీద ఉంటారు, బ్రాహ్మణగూడెం మీద నుండి వెళ్ళడానికి అవకాశం లేదు ఎస్ఐ నరేంద్ర తెలిపారు

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిర్వహించాలి**

**ప్రతి ఇంటికి బీఎల్వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**

**రాజకీయ పార్టీలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి**

**ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మే-29:**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి బీఎల్వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ - 2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్వైజర్లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరీ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల హక్కులను కాపాడటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత.





## కాంగ్రెస్ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రక్రియపై పూర్తి స్థాయి అవగాహనతో ముందుకు సాగాలి పరకాల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్స్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ క్రాస్ రోడ్డు వద్ద గల ఎన్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన పరకాల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్స్ శిక్షణ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అయుబ్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రక్రియ, ఓటర్ల జాబితా నిర్వహణ, బూత్ స్థాయి బాధ్యతలపై ఎంపీ కడియం కావ్య సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు...ఓటర్ల జాబితా నిర్వహణ, బూత్ స్థాయి అధికారుల బాధ్యతలు ఎన్నికల ప్రక్రియలో వారి పాత్రపై సమగ్ర అవగాహన కల్పించారు.కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలు,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని,స్థానిక ఓటర్లతో మంచి సంబంధాలు ఏర్పరచుకుని, వారి సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు కేంద్ర ఎన్నికల సంఘం (జుజ×) లేదా పార్టీ నిర్వహించే శిక్షణా తరగతులకు తప్పనిసరిగా హాజరై నిబంధనలు తెలుసుకోవాలి.ఓటరు జాబితాలో అక్రమాలు, దొంగ ఓట్ల చేరికలను ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ "ఓటు చోరీ" (ఎశీవ ంష్ట్రవట్) పేరుతో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో పెద్ద ఎత్తున ప్రచార ఉద్యమాన్ని చేపట్టింది అన్నారు.అధికార బీజేపీ, ఎన్నికల సంఘం (జుజ×) కుమ్మక్కై ఓట్లను తొలగిస్తున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఈ కార్యక్రమాన్ని ఉధృతం చేసింది.ఓట్లను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున ఊరూరా సంతకాల సేకరణ యుద్ధాన్ని ప్రారంభించింది అన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుండి తెలంగాణలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ూ×=) మూడో దశ ఓటరు నమోదు, జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభం కానుంది అని అన్నారు.ఈ సర్వే ద్వారా ఇంటింటికీ బూత్ లెవెల్ అధికారులు (దీూలు) తిరిగి అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు మార్పులు చేపట్టనున్నారు అని తెలిపారు.మీకు కేటాయించిన నిర్దిష్ట నియోజకవర్గం లేదా బూత్ వివరాలను బట్టి, ఏవైనా డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే మీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జికి లేదా స్థానిక పార్టీ కమిటీకి సమాచారం అందించాలి అన్నారు.

# గాలి వానకు కూలిన భారీ వృక్షం: రాకపోకలను పునరుద్ధరించిన జనసేన, టిడిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం దొమ్మేరు -- కాపవరం: గురువారం కురిసిన భారీ గాలి వానకు దొమ్మేరు, కాపవరం గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై ఒక భారీ వృక్షం ఒక్కసారిగా కూలిపడింది. ప్రధాన రహదారిపై చెట్టు విరిగిపడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ൧తక్షణమే స్పందించిన స్థానిక నాయకులు ఈ విషయం తెలుసుకున్న వెంటనే జనసేన మండల పార్టీ కాపవరం సొసైటీ అధ్యక్షులు లిసుంకర సత్తిబాబు, కాపవరం గ్రామ టిడిపి అధ్యక్షులు లిలిపెంద్యాల శీలి´మ అనుచరులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.రహదారిపై అడ్డంగా పడిన భారీ వృక్షాన్ని తొలగించేందుకు వారు స్వయంగా రంగంలోకి దిగారు. వారి ఆధ్వర్యంలో కార్యకర్తలు, స్థానికులు కలిసి శ్రమించి, చెట్టు కొమ్మలను నరికి రోడ్డు పక్కకు తొలగించారు.లిప్రజల హర్షం:లినాయకులు సకాలంలో స్పందించి, శ్రమదానంతో చెట్టును తొలగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించడం పట్ల స్థానిక ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కోసం వేచి చూడకుండా, బాధ్యతగా ముందుకొచ్చి సమస్యను పరిష్కరించిన సుంకర సత్తిబాబు, పెంద్యాల శీనులను పలువురు అభినందించారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఆర్ట్స్ కళాశాలలో పాలీసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాలీసెట్ అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించి విద్యార్థికి అడ్మిషన్ సర్టిఫికెట్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల కోసం కౌన్సిలింగ్ ప్రక్రియ జూన్ 1 వరకు కొనసాగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే విద్యార్థులు అవసరమైన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు వెంట తీసుకొని రావాలని సూచించారు. అడ్మిషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని విద్యార్థులకు ఆమె విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



# మొదటి వెయ్యి రోజుల ప్రాధాన్యత పైన అవగాహన కల్పించడం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

## నిమ్మపల్లి అంగన్వాడి కేంద్రంలోఅవగాహన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని జిల్లా నిమ్మపల్లి గ్రామంలో 3 వ అంగన్వాడి కేంద్రంలో"మొదటి వెయ్యి రోజుల ప్రాధాన్యతపై అవగాహన గాను గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మట్లాడుతూగర్భధారణ ప్రారంభం నుండి బిడ్డ రెండు సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు ఉన్న కాలం ఎంత ముఖ్యశీ అనేది, తెలుపుతూ పోషకాహారం తీసుకోవడం గురించి వివరించారు.వ్యక్తిగత పరిశుభ్రత గురించి తల్లిపాల ప్రాముఖ్యత చెప్పడం జరిగింది బాల్య వివాహాల వళ్ళ కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగలక్ష్మి అంగన్వాడి టీచర్ శారద ఆయా మహిళా సంఘ సభ్యులు తల్లులు కిషోరబాలికలు పాల్గొన్నారు.












# నాగేశ్వర్ రావు పై మండిపడ్డ జనసేన నాయకులు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి



: మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా శుక్రవారం జనసేన పార్టీ నాయకులు మాయ రమేష్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాయ రమేష్, జిల్లా కో ఆర్డినేటర్ మంతెన సంపత్ మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వర రావు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడటం తెలంగాణ మేధావులుగా చెప్పుకునే వ్యక్తులు మాట్లాడటం ఏమిటని వ్యవస్థ గురించి ఆయన పరిపాలన గురించి మాట్లాడాలి తప్ప వ్యక్తిగత జీవితం గురించి కాదని అన్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయం కోసం ఏనాడు కుల సంఘాలను విడదీయలేదని అందరు కలిసి ఐక్యతతో తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ రావడం అడ్డుకుంటాం అని మాట్లాడటం విడ్డూరంగా ఉందని పవన్ కళ్యాణ్ చిరునామా తెలంగాణ అని అన్నారు. పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ సమావేశంలో జనసేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల సాగర్, సీనియర్ నాయకులు పిట్టల సుధాకర్, వోడ్నల హరీష్, ఎర్రోజుల సదానందం, మేకల పవన్ కళ్యాణ్, ముక్తా అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్క మాటలు దేశద్రోహం కదా ?..






మిలిటెంట్ కార్యకలాపాలు చేపట్టాలి, సింగరేణి భవన్, జిఎం కార్యాలయాలు కాలబెట్టండి, రైల్వే పట్టాలు కొసివేయడం, భద్రతకు ముప్పు కలిగించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్..

సింగరేణి గడ్డ ఒకప్పుడు సికాస పోరాటాల గడ్డ, పోలీసులతో భయపెట్టిన వారికి చుక్కలు చూపెట్టిన సికాస గడ్డ మాజీ మంత్రి హరీష్ రావు..

ఎన్నికల్లో ఇచ్చిన మాట మారు మాట్లాడని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్..

దేశంలో నమోదవుతున్న ఉపా కేసులు కనువిప్పు కలగాలి, పార్లమెంట్ భద్రత ఉల్లంఘనలో 14000 ఛార్జ్ షిట్..


నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

హైదరాబాద్ తెలంగాణ భవన్ వేదికగా మంగళవారం జరిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడిన మాటలు బొగ్గు సంఘం నాయకుల సాక్షిగా బిఆర్ఎస్ పార్టీకి నిప్పు పెట్టింది. సింగరేణి కార్యాలయాలు కాలబెట్టండి, రైలు పట్టాలు కోసేయండి, మిలిటెంట్ కార్యకలాపాలకు ప్రణాళికలు వేయండి, ముందు కాలబెట్టు డబ్బులు అవే వస్తాయని, జాతీయ రహదారి దిగ్బంధం, ధర్నాలకు రైతులు రావడం లేదు అంటూ మన వాళ్ళే వందమంది వస్తున్నారని, ఉద్యమం ఉధృతం కావాలంటే మిలిటెంట్ తరహా కార్యకలాపాలు చేపట్టాలని బాల్క తెలంగాణ భవన్ సాక్షిగా అన్నారు. బాల్క వ్యాఖ్యల పై మందమర్రి పోలీసులకు కాంగ్రెస్ నాయకులు నిరటి వెంకటేష్ అధ్వర్యంలో ఫిర్యాదు, మల్కాజిగిరి పోలీసులకు మహిళా నాయకురాలు రామిల్ల రాధిక ఫిర్యాదు, ఎమ్మెల్సీలు రాష్ట్ర డీజీపీ వరకు వెళ్లి సుమన్ పై ఫిర్యాదులు చేశారు. బాల్క సుమన్ బుధవారం నిర్వహించిన మరో సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రామగుండం, జడ్చర్ల ఎమ్మెల్యేలు ఫ్యాక్టరీ తగలబెడుతా అనడం, నరుకుత అనడం, ప్రగతి భవన్ బాంబులు పెట్టీ పేలుస్త అనడం పట్ల ఎందుకు కేసులు నమోదు కాలేదని ప్రశ్నించారు. సింగరేణిలో నలుబై లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం కావడం జరిగిందని సింగరేణి సంస్థ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సొమ్ముగా మారిందని మండిపడ్డారు. తను తెలంగాణ ఉద్యమ సమయం నుండి మొన్న క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల వరకు వందలసార్లు అరెస్ట్ కావడం జైలు జీవితం గడపటం జరిగిందని అన్నారు. క్యాతనపల్లీ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తలపెట్టిన సభలో పాల్గొన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ సింగరేణి గడ్డ ఒక్కపుడు సికాస పోరాటాల గడ్డ, పోలీసులతో భయటపెట్టిన వారికి చుక్కులు చూపెట్టిన సికాస గడ్డ ఇది, కాంగ్రెస్ తాటాకు చప్పుల్లకు భయటపడే గడ్డ కాదు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోల్ బెల్ట్ అసాంఘిక శక్తులకు అంతర్గత శుద్ధితో తమ అంతరాత్మ సాక్షిగా అండగా నిలబడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు ముఖ్యంగా యువత నుండి తీవ్ర వ్యతిరేకతను ముటగట్టుకుంది. కోల్ బెల్ట్ లో గులాబీ ఎమ్మెల్యేల అరాచకాలు శృతిమించిన నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఎత్తుకున్న నల్ల నేల బిడ్డలు నెలకు ఎత్తేసికొట్టారు అనేది స్పష్టం. బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం కావచ్చు అధికారంలోకి కాంగ్రెస్ రావడం కావచ్చు ప్రజలే న్యాయనిర్ణేతలుగా బాధిత ప్రజలు ఓటుతో పాలకులుకు బుద్ధి చెప్పారు తప్ప ముగిసిన సికాస, పీపుల్స్ వార్, పాణిబక్షి దళాలు లేదా ముఠాలు కాదు అనేది ఈ నాయకులకు తెలిసేలా, అర్థం అయ్యేలా ఎవ్వరు చెప్పాలి?. నాటి పరిస్థితుల్లో సికాస 1983 నుండి 2005 వరకు కార్మికుల కోసం వారి హక్కుల కోసం ఎన్ని త్యాగాలు చేసిందో అంతకు మించిన ధనార్జన, అధర్మ, అవినీతి, అనైతికత కార్యకలాపాలతో కొందరు మావోయిస్ట్ సానుభూతి పరులు కోట్ల రూపాయలు వెనకవేసుకున్న ముఠా సభ్యులు అప్పుడు బిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాటలకు ట్యూన్ కలపడం కోల్ బెల్ట్ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. రాజకీయ జీవితం అంధకారం కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులకు కోల్ బెల్ట్ ప్రజలు అధికారం అందిస్తే బాధ్యతగల పోలీసులు, ఇంటలిజెన్స్ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని ప్రజలను పీడించే మాజీ మావోయిస్టులు, అరాచకవాదులకు అభయం ఇస్తు కాంగ్రెస్ వృక్షపు కొమ్మల మీద స్థానం కల్పించి బిఆర్ఎస్ పార్టీని మించిపోతున్న కాంగ్రెస్ పార్టీ తీరు కోల్ బెల్ట్ లో కాంగ్రెస్ పతనానికి భవిష్యత్తులో నాంది అవుతుందేమో. కోల్ బెల్ట్ కరువు ప్రాంతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ బాధితులైనా నిరుద్యోగులు, యువకులకు ఎన్నికల సమయంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి 45000ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలో గెలుపొంది ఎమ్మెల్యే వివేక్ మంత్రి సైతం అయ్యారు, తన కుమారుడు ఎంపి అయ్యారు. నియోజకవర్గం యువత మాత్రం నిరుద్యోగం, నిరాశ, నిస్పృహతో నివురుగప్పిన నిప్పులా ఉన్నారు. రెండు దశాబ్దాలుగా గూఢచార పనులు నడుపుతు కుటుంబాలకు కుటుంబాలను తమ మనుగడ కోల్పోయే పరిస్థితికి కారకులైన ఓ బృందం అవినీతి అనైతికత కార్యకలాపాలతో కోల్ బెల్ట్ లో పలువురు ఎమ్మెల్యేలను గుప్పెట్లో పెట్టుకొని ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చేయడం సాంప్రదాయంగా వస్తుంది. అలాంటి ముఠా సభ్యులు కొందరు ఓ కార్యక్రమం ఏర్పాటు చేయడం అందులో మంత్రి తన ప్రచారం కోసం పాల్గొనడం తీవ్ర చర్చకు తెరలేపింది. 45000ల ఉద్యోగాలు అంటూ మంత్రి ఎన్నికల ప్రచారంలో గీత గీయడం ఆ అంశంపై నేటికి మారు మాట్లాడకుండా కొత్తగా నియోజకవర్గం నుంచి వందమందితో మొదలై దశల వారీగా విదేశాలకు యువతను ఎగుమతి చేస్తానని ఇది గొప్ప ప్రభుత్వ యజ్ఞం అంటూ మంత్రి మరో పెద్ద గీత గీయడం కోల్‌బెల్ట్ ప్రజలకు తెలియదంటారా? దీనికి తోడు నియోజకవర్గంలో సింగరేణి గనులు మూతపడటం, అవసరమైన స్థాయిలో కొత్త గనులు రాకపోవడంతో పేదరికం విలయతాండవం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల ఖర్చుల కోసం బాల్క భూములను రాయించుకున్న గులాబీ రియల్ ఎస్టేట్ రాబందులు పదవులు బోగాలు అనుభవిస్తే అభిమానం చూపిన పాపానికి యువతను నేరాలకు ప్రేరేపించడం ఏమిటి?. బీఆర్ఎస్ నాయకులు కావచ్చు, కాంగ్రెస్ పాలకులు కావచ్చు మీ మీ స్వప్రయోజనాల కోసం ఆగ్రహావేశాలతో ఉన్న యువకులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ప్రసంగంతో యువత జీవితాలను నాశనం చేయడం, జైలుపాలు చేయడమే మీ ఉద్దేశమా అంటూ కోల్‌బెల్ట్ ప్రజలు ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఈ ప్రశ్నల నుండి మీరు తప్పించుకుని తిరుగుతారని బొగ్గు బిడ్డలు అడుగుతున్నారు. నాయకుల రెచ్చగొట్టే ప్రసంగాలు, తప్పుడు ఆలోచనలతో తీవ్రవాద చర్యలకు పాల్పడిన యువకుల పై నమోదైన ఉపా కేసు దేశ యువత కళు తెరిపిస్తోంది. 2023లో పార్లమెంట్ లోకి చొరబడి దేశవ్యతిరేక చర్యలకు పాల్పడిన ఆరుగురు యువతి, యువకుల ఘటన పై దేశ చరిత్రలోనే 140 మందికి పైగా ఎంపీలు సస్పెండ్ కావడం తెలిసిందే. నాటి పార్లమెంట్ భద్రత ఉల్లంఘన ఘటన అందరికీ గుర్తుంది. ఈ ఘటనలో యువకుల పై ఉపా కేసు నమోదు కావడం, రెండు సంవత్సరాలు గడుస్తున్నా జైలు, కోర్టుల మధ్యే వారి జీవితం కొనసాగడం కనిపిస్తుంది. ఈ కేసు విచారణలో ఢిల్లీ ప్రత్యేక సెల్ బృందం గత వారం 14,000 పేజీల ఛార్జ్ షీట్ కోర్టుకు సమర్పించడం జరిగింది. దేశం ఉలిక్కిపడెల చోటుచేసుకున్న ఘటనలు, దుర్ఘటనలు భీమా కోరేగావ్ 16 మంది నిందితులు ఆరోపణలు ఎదుర్కోవడంలో 10000 ఛార్జ్ షిట్ నమోదు కాగా ఇతర బాంబు పేలుళ్ల పై నమోదైన ఉపా కేసులతో పోల్చితే పార్లమెంట్ భద్రత ఉల్లంఘన దుర్ఘటనలో 14000 ఛార్జ్ షిట్ నమోదు కావడం అగ్రగామిగా నిలిచింది. బాల్క కావచ్చు, మరో గెలుపొందిన నాయకుడు కావచ్చు తమ స్వార్థం కోసం రెచ్చగొట్టే వాక్యాలు ప్రసంగంతో వారి అనుచరులైన యువతను ఉపయోగించి, జాతి సంపద అయిన రైల్వేను కోయాలని, సింగరేణి సంస్థ లేదా గని కార్మికుల ఆస్తులను ధ్వంసం చేయాలనే వంటి చర్యలకు ప్రేరేపించడం వల్ల తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సింది ఎవ్వరు ?. చివరకు బలి అవుతున్నది ఎవ్వరు?. యువత కాదంటారా? ఎన్కౌంటర్ లో మరణించిన మావోయిస్టు అంత్యక్రియలకు హాజరైన గదే ఇన్నారెడ్డి లొంగిపోయిన మావోయిస్టులను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ హోమ్ మంత్రి అమిత్ అనిల్ చంద్ర షా ల పై చేసిన వ్యాఖ్యలకు కేసు నమోదు చేసి జైలుకు పంపే గౌరవ చట్టం అధికారంలో లేదా ప్రతిపక్షంలో ఉన్న వారి పట్ల నోరు, కండ్లు, చెవులు ఎందుకు మూసుకుంటుంది, పాలితులకు వర్తించే చట్టం ప్రతినిధులకు, పాలకులకు ఎందుకు వర్తించడం లేదు మై లాడ్..

# కోటగిరి మండల కేంద్రంలోని మహిళా సంఘాల వివో ఏలకు బి.ఆర్.ఎస్ మద్దతు.

**కోటగిరి, మే 29, నీలగిరి వార్తా ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో దీక్షలు చేపడుతున్న ఐకెపి వివో ఏ లకు బి.ఆర్.ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షల్లో కూర్చోవడం జరిగింది వివో ఏళ్లతో సమస్యలపై చర్చించడం జరిగింది గతంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా అప్పటి ఎమ్మెల్యే సీతక్క వివోఏలకు కనీసం 28 వేల రూపాయల నెలసరి వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అని హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలి అని బీమా సౌకర్యం కల్పించాలి అని అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలి అని అసెంబ్లీలో డిమాండ్ చేయడం జరిగింది నేడు అదే శాఖకు మంత్రిగా కొనసాగుతున్న సీతక్క తక్షణమే ఐకెపి వివో ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి అని బి ఆర్ ఎస్ కోటగిరి మండల నాయకులు తెల్ల రవికుమార్ డిమాండ్ చేశారు అధికారంలోకి వచ్చేందుకు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు తక్షణమే వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు రాబోయే రోజులలో ప్రభుత్వ ఉద్యోగులంతా రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు అధికారంలోకి వచ్చేందుకు ఉద్యోగులకు యువకులకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇవ్వడం జరిగింది అని మండిపడ్డారు తక్షణమే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు విఏఓలతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలి అని లేనట్లయితే వారి ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మోరే కిషన్, సమీర్, నజీర్, కప్ప సంతోష్ ,శంకర్ గౌడ్ ,బేగారి మారుతి, ఉమాకాంత్ ,యోగేష్, దత్తు, మసూద్, వజాద్ రహీం, మేత్రి గంగాధర్, శివ, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు వివో ఎల ఉద్యోగ సంఘం నాయకులు మండలంలోని వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.





# "మొదటి వెయ్యి రోజుల ప్రాధాన్యత పైన అవగాహన కల్పించడం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలం మరియు గ్రామంలో నీ అంగన్వాడీ కేంద్రంలో"మొదటి వెయ్యి రోజుల ప్రాధాన్యతపై అవగాహన గాను గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మట్లాడుతూగర్భధారణ ప్రారంభం నుండి బిడ్డ రెండు సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు ఉన్న కాలం ఎంత ముఖ్యశీ అనేది, తెలుపుతూ పోషకాహారం తీసుకోవడం గురించి వివరించారు.వ్యక్తిగత పరిశుభ్రత గురించి తల్లిపాల ప్రాముఖ్యత గురించి మెడికల్ ఆఫీసర్ రమ చెప్పడం జరిగింది ఎన్జీ ఓ శ్యామల బాల్య వివాహల వళ్ళ కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో గ్రామసర్పంచ్ మకిలీ దాస్ ఉపసర్పంచ్ తోపారపు అర్జున్ వార్డ్ సభ్యులు సుజాత, మానస గార్లు, మెడికల్ ఆఫీసర్ రమ ఎన్ జీ ఓ శ్యామల ఐసీడీఎస్ సూపర్వైజర్ లు పైని మాధ్యా,భాగ్యలక్ష్మి, విఓఏ భార్గవి, రమ, ఆశాలు మణెమ్మ,పుష్ప,ఎస్తేరు అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, స్వప్న, శారద, నర్మదా, గీత, మహిళా సంఘ సభ్యులు, తల్లులు కిషోరబాలికలు పాల్గొన్నారు.









# శాత్రాజుపల్లెలో లో నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల విద్యభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కృషి చేస్తాయి

చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల విద్యభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కృషి చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొనీ వేములవాడ పట్టణంలోని శాత్రాజ్పల్లి నూతన అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రణాళిక పెట్టుకొని ప్రతి వారం ఒక్కో శాఖ ఆధ్వర్యంలో గ్రామ, మండల, నియోజకవర్గ , జిల్లా స్థాయిలో పలు కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్నట్లు తెలిపారు... చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా, ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పసిపిల్లలలో పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు చిన్నారులకు ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడంలో అంగన్వాడీ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతోందన్నారు..పక్క భవనాలు లేని అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని తెలిపారు.. రాష్ట్రంలో విద్యా విధానంలో సమూల మార్పులు చేపడుతున్నట్లు తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు అయిందని, రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మిస్తున్నామని వెల్లడించారు. నాణ్యమైన భోజనం, విద్య అందిస్తామని తెలిపారు.కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచామని, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఒకటి వస్తాయని, ఒక్కో స్కూల్ లో 1500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 36 వేల బెడ్స్ ఆసుపత్రుల్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.
రైతు ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల పొలాసా తరహాలో వేములవాడ నియోజకవర్గ పరిధిలో మర్రిపల్లి గ్రామంలో 40 ఎకరాల్లో నూతన రైతు విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసాం అన్నారు... తద్వారా రైతులకు నూతన వ్యవసాయ విధానంలో, నూతన వంగడాలతో రైతులు వ్యవసాయం చేసేలా ప్రోత్సాహకం అందజేయున్నట్లు తెలిపారు.. శాత్రాజ్పల్లిలో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రునీ తొందర్లోనే పూర్తి చేసుకొని త్వరలోనే ప్రారంభం చేసుకుందాం అన్నారు ఇచ్చట మున్సిపల్ కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజాం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు













# సైబర్ క్రైమ్ పై నేరాల మోసపూరితనంపై పోలీసులు అవగాహన.

**కోటగిరి, మే 29, నీలగిరి వార్త ప్రతినిధి.**


కోటగిరి మండల కేంద్రంలో నీ గ్రామంలో కోట గల్లి వద్ద ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాల మోసపూరితము పై ప్రజలకు అవగాహన శుక్రవారం సాయంత్రం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలతో ఫోన్లో వచ్చిన ఓటీపీలను ఇలాంటి షేర్లను లింకు చేయవద్దని ఎవరైనా ఓటిపి అడిగితే చెప్పవద్దని జాగ్రత్తగా ఉండమని అవగాహన కల్పించారు పిల్లలను ఫోన్లో పై దృష్టి ఎక్కువగా ఉంటుంది కనుక వారు ద్వారా ఏదైనా ఓటిపి షేర్ లింక్ అయితే డబ్బులు పోతాయని వివరించారు. అలాగే పిల్లలకు బైక్లు ఇవ్వరాదని ఇచ్చినా గాని తప్పకుండా హెల్మెట్ ధరించుకోవాలని బండి కాగిత పత్రాలు కూడా దగ్గర ఉంచుకోవాలని పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంతోష్, సుధాకర్, పాల్గొన్నారు.



# స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను కలిసినా టీఎన్జీవో ఉద్యోగులు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ నుండి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన నల్ల వెంకటరెడ్డి ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వకంగా స్వాగతం తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారిని నాయకులు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదోన్నతులు అందుకోవాలని, అలాగే ప్రభుత్వ పరిపాలనలో ప్రజలకు మరియు ఉద్యోగులకు మరింత సేవలు అందించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డం సుధాకర్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి, కార్యదర్శి ఎలదాసరి లింగయ్య, మహిళా చైర్మన్ ఇరుమల్ల శారద, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్, నాయకులు గోవిందపతి శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు..

**కోటగిరి, మే 29, నీలగిరి వార్త ప్రతినిధి.**

బోధన్ పట్టణ కేంద్రంలో ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య పరీక్షలను ముత్తూట్ ఫైనాన్స్ ఎదుట ఏర్పాటు చేశారు. స్నేహ శ్రీయ మొబైల్ లేబలేటరి సర్వీస్ ద్వారా జీవనశైలి వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు రక్తపోటు, షుగర్, కొలస్ట్రాల్, క్రియాటినిస్, యూరిన్ షుగర్, యూరిన్ అల్బుమిన్, హెచ్ బి ఏజీ పరీక్షలను ఉచితంగా చేశారు. 120 మందికి వైద్య పరీక్షలనుముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యలో ఉచిత వైద్య పరీక్షలు... బోధన్ : బోధన్ పట్టణ కేంద్రంలో ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యలో శుక్రవారం ఉచిత వైద్య పరీక్షలను ముత్తూట్ ఫైనాన్స్ ఎదుట ఏర్పాటు చేశారు. స్నేహ శ్రీయ మొబైల్ లేబలేటరి సర్వీస్ ద్వారా జీవనశైలి వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు రక్తపోటు, షుగర్, కొలస్ట్రాల్, క్రియాటినిస్, యూరిన్ షుగర్, యూరిన్ అల్బుమిన్, హెచ్ బి ఏజీ పరీక్షలను ఉచితంగా చేశారు. 120 మందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ మహేష్ బాబు, మార్కెటింగ్ మేనేజర్ రఘు, క్లస్టర్ ఇంచార్జీ షాదుల్, బోధన్ బ్రాంచ్ మేనేజర్ నవీన్ తదితరులు ఉన్నారు. నిర్వహించారు. ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ మహేష్ బాబు, మార్కెటింగ్ మేనేజర్ రఘు, క్లస్టర్ ఇంచార్జీ షాదుల్, బోధన్ బ్రాంచ్ మేనేజర్ నవీన్ తదితరులు ఉన్నారు.

